# కర్నాటక రాష్ట్ర ప్రౌఢ శిక్షణ సామర్థ్యాధారిత

# తరగతివారు విస్తృత అభ్యాస ప్రమాణాలు

**విషయం : తెలుగు**

**తరగతి : 1 నుండి 5వ తరగతి**

*********************************************************
*

1. డా॥ కె. ఆశాజ్యోతి, సంచాలనా సమితి

సంపన్మూల వ్యక్తి,

అధ్యక్షులు, తెలుగు శాఖ,

బెంగుళూరు విశ్వవిద్యాలయం,

బెంగుళూరు-560 056

2. టి. ఆనందేశ్వరరావు, సభ్యుడు,

ఉపాధ్యాయులు,

ప్రభుత్వ తెలుగు ప్రాథమికోన్నత పాఠశాల,

జీవనహళ్లి, బెంగుళూరు.

3. ఎం. వెంకటరమణప్ప, సభ్యుడు,

ముఖ్యోపాధ్యాయులు,

ప్రభుత్వ తెలుగు ప్రాథమికోన్నత పాఠశాల,

మర్ఫీటౌన్, హలసూరు, బెంగుళూరు.

4. సి. నాగేశం, సభ్యుడు,

పదవి విరమణ తెలుగు పండితులు,

ఆర్.బి.ఎ.ఎన్.ఎం.ఎస్. ఉన్నత పాఠశాల,

బెంగుళూరు.

5. బి. లక్ష్మీదేవి, సభ్యురాలు,

సమూహ సంపన్మూల వ్యక్తి,

బి.ఇ.ఓ. కార్యాలయం, ఉత్తర వలయం-3,

బెంగుళూరు ఉత్తర జిల్లా.

6. జి. జాన్సినాగవల్లి, సభ్యురాలు,

ఉపాధ్యాయిని,

ప్రభుత్వ తెలుగు ప్రాథమిక పాఠశాల,

తారకరామనగర, నెల్లూరుపురం, బెంగుళూరు.

****************************************

## తరగతి : 1 నుండి 5వ తరగతి

## విషయం : ప్రథమ భాష తెలుగు

క్షేత్రం

1. శ్రవణం
2. భాషణం
3. పఠనం
4. లేఖనం

క్షేత్రం : శ్రవణం విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు విషయం : ప్రథమ భాష తెలుగు

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం 1** **సరళమైన వాడుకలోగల ప్రసిద్ధ ప్రాసలు, పాటలు, కథలను ఆలకించడంతోపాటు అర్థంచేసు కోవడం.** | **సామర్థ్యం 1** **సరళ మరియు వాడుకలో ఉండే ప్రాస గీతాలు, పాటలు, గేయాలు కథలను విని అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 1** **కథనం, వివరణ మరియు పొడుపుకథలను ఆలకించడంతో పాటు అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 1** **పరిచిత సన్నివేశాలలో సరళ సంభాషణలను వినుటంతోపాటు అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 1** **సంవాదం, చర్చ మరియు నాటకాలు వినడంతో పాటు అర్థం చేసుకొనడం.** |
| ★ 'ప్రాస' అర్థం, అది ఎలా వుంటుందో తెలియజేయాలి. | ★ ప్రాస పదాలు, ప్రాస గీతాలు, ఎలా ఉంటాయో అర్థమై ఉండాలి. | ★ కథనం, పొడుపుకథలు గురించి తెలిపే వివరాలను విని అర్థం చేసుకోవడం. | ★ పరిచిత సన్నివేశాలలోని విషయాలను ఆధారం చేసుకుని సరళ సంభాషణలను వినుడం. | ★ నిత్య సన్నివేశాలను ఆధారంగా చేసుకొని జరిగే సంవాదాలను విని అర్థం చేసుకొనడం. |
| ★ నిత్య జీవితంలో ఎదురయ్యే సరళ సందర్భాలకు సంబంధించిన ప్రాస పదాలను వినింపించడం, ఉదా: అమ్మ–కొమ్మ, అన్న–వెన్న. | ★ శిశుగేయాలు, ప్రాసపాటలు విని అర్థం చేసుకొని చెప్పగలిగే స్థాయి రావాలి. | ★ అధ్యాపకుడు పొడిచి, విప్పే పొడుపు కథలను విని అర్థం చేసుకోవడం. | ★ టి.వి., రేడియో మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే సరళ సంభాషణలను వినుడం. | ★ పాఠంలో గల సంవాదాన్ని అర్థం చేసుకొనడం. |
| ★ వాడుకలోగల సరళ ప్రాసలు గల పాటలు/కవితలు వినిపించడం, ప్రాసలను అడిగి తెలుసుకోవడం. | | ★ కన్నడ–తెలుగు భాషలలోని ఒకే పోలిక గల పొడుపుకథలను విని అర్థం చేసుకోవడం. | | ★ తరగతిలో నడిచే సంవాదం, చర్చలలో పాల్గొనడం. |
| ★ చిన్న కథ చెప్తూ అందులో ప్రాసలకు ప్రాధాన్యతనిస్తూ వినిపించడం. | | ★ సందర్భానుసారంగా కథనం చెప్పడాన్ని విని, అర్థం చేసుకోవడం. | | ★ సంవాదం, చర్చలలో పాల్గొనేటప్పుడు వరుస క్రమాన్ని పాటించడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | ★ విషయాన్ని ప్రతిపాదించేటపుడు తమ వంతు వచ్చేవరకూ వేచి ఉండడం. |
| | | | | ★ ఇతరులు విషయాన్ని ఎలా ప్రారంభిస్తారో విని సంవాదంలో సక్రమంగా పాల్గొనడం. |
| | | | | ★ ఇతరుల అభిప్రాయాలను గౌరవించి గుంపు కార్యాచరణాలలో ఒకరి తరువాత ఒకరు మాట్లాడడం. |
| | | | | ★ పాఠంలోని సంభాషణలను స్వరభావంతో చెప్పడం, పాత్రలను అభినయం చేయడం. |
| | | | | ★ సంవాదం, చర్చ, నాటకానికి గల వ్యత్యాసాన్ని గమనించి అర్థం చేసుకొనడం. |
| | | | | ★ నాటక, చర్చ పోటీలలో పాల్గొని విషయ సంగ్రహణా శక్తిని పెంపొందించుకొనడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం 2<br>పరిచిత సన్నివేశాలలోని సంభాషణలను, సంవాదాలను అర్థంచేసుకోవడం.** | **సామర్థ్యం 2<br>పరిచిత సన్నివేశాలపై సంభాషణలు సంవాదాలు వినడం అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 2<br>అపరిచిత సన్నివేశాలు, సంభాషణలు, సంవాదాలు అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 2<br>అపరిచిత సన్నివేశలలో సంభాషణ మరియు సంవాదనలను అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 2<br>అపరిచిత సన్నివేశాలలో సంభాషణ, సంవాదం మరియు చర్చలను అర్థం చేసుకొనడం.** |
| ★ ఉదయం ప్రార్థనకు ముందు, తరువాత ఉపాధ్యాయులు చెప్పే సంభాషణలను ఆలకించడం. | ★ ధ్వని ముద్రికల్లో, సి.డి.ల్లో వివిధ పక్షుల కిలకిలారాగాలు, జంతువుల ధ్వనులు వినిపించాలి. ధ్వనుల భేదాలను తెలుసుకొనే స్థాయి రావాలి. | ★ అపరిచిత సన్నివేశాలైన పెళ్ళి, జాతర, సంత, హోమం వంటి వాటిలోని సంభాషణలు విని గ్రహించడం. | ★ అపరిచిత సన్నివేశాలలో సంభాషణ మరియు సంవాదనలను అర్థం చేసుకోవడం. | ★ తరగతిలో అపరిచిత సన్నివేశాలను కల్పించి విద్యార్థులు సంభాషించడం. |
| ★ పై తరగతులకు నిర్వహించే సంవాదాలను ఆలకింప చేయడం. | ★ బడి, ఇల్లు, పరిసరాలలోని మనుషుల మధ్య జరిగే సంభాషణల్ని విని అర్థంచేసుకోవాలి. | ★ టి.వి.లో ప్రసారమయ్యే ప్రజావేదిక, రోగాలు–నివారణలు, వంటి కార్యక్రమాలు, పెద్దలతో జరిపే సందర్శనలను విని అర్థం చేసుకోవడం. | ★ అపరిచిత సన్నివేశాలలో 2, 3 పాత్రల మధ్య జరిగే సంభాషణలను గ్రహించడం. | ★ ఉపాధ్యాయులే ఒక పాత్రధారులుగా పాల్గొని సంభాషణను గ్రహింపచేసి తరువాత సంభాషణలను గురించి ప్రశ్నించడం. |
| ★ టి.వి.లో వచ్చే పిల్లల కార్యక్రమాలలోని సంవాదాలను వినిపించడం. | | ★ పౌరాణిక పాత్రలు, సామాజిక సమస్యలపై చిరు ప్రసంగాలు, పెద్దల అనుభవాలు వంటివాటిని ధ్వని ముద్రికల ద్వారా విని గ్రహించడం. | ★ సరళ సంభాషణలుగల నాటకం విని అర్థం చేసుకోవడం. | ★ అపరిచిత సన్నివేశాలలో నడవడిక, మాటతీరు, కొత్త కొత్త పదాలు విని అర్థం చేసుకోవటం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ అమ్మ–నాన్న, కూరగాయలవాడు–అమ్మ, డాక్టరు–రోగి వంటి వారి మధ్య జరిగే సంభాషణలు, ఉపాధ్యాయుడు/పై తరగతి పిల్లలచే పాత్ర పోషణ ద్వారా వినిపించడం. | | ★ వివిధ ప్రాణుల అరుపులు, ప్రకృతిలోని అంశాల (నీరు, గాలి, ఉరుము) శబ్దాలను విని ఆ సందర్భాన్ని ఊహించుకోవడం. | | ★ ఆస్పత్రి, బ్యాంకు, పరిశ్రమలు, మ్యూజియం జంతు ప్రదర్శనశాలలు, గ్రంథాలయం, విహారయాత్ర, మొదలైన అపరిచిత సన్నివేశాల సందర్శన తద్వార సందర్భోచితంగా వాక్య రచనలు గుర్తించడం. |
| ★ పిల్లలచే కొన్నింటిని అభినయింపచేసి వారి గ్రహణ సామర్థ్యం పరీక్షించడం. | | | | ★ రేడియో లేదా టి.వి.లలో కథ, నాటకం గురించి సంభాషణ, సంవాదం, చర్చలు జరపడం. |
| | | | | ★ స్వంత అభిప్రాయాలు వెల్లడించే శక్తిని పెంపొందించడం. చర్చల ద్వారా మాటకారితనాన్ని మౌఖిక అభివ్యక్తిలాంటి సామర్థ్యాలను పెంపొందడం. |
| | | | | ★ సంభాషణ, సంవాదం, చర్చ వీటి వ్యత్యాసాన్ని తెలుసుకోవడానికి కృత్యాలు చేయడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం 3**<br>**పరిచిత సన్నివేశపు సూచన, మౌఖిక అవసరాలను అర్థంచేసుకోవడం.** | **సామర్థ్యం 3**<br>**పరిచిత సన్నివేశాలలోని మౌఖిక క్రియలు, సూచనలు, ఆదేశాలు వినడం తదనుగుణంగా నడచుకోవడం.** | **సామర్థ్యం 3**<br>**ఆటలను ఆడేందుకు, సరళ కార్యాచరణలను కార్యరూపానికి తెచ్చేందుకు మౌఖిక సూచనలను అర్థంచేసుకోవడం.** | **సామర్థ్యం 3**<br>**ఆటలు ఆడేటప్పుడు మరియు వరుస క్రమంలో ఉన్నప్పుడు మౌఖిక సూచనలను అర్థం చేసుకోవడం.** | **సామర్థ్యం 3**<br>**మౌఖిక సూచనలను అర్థం చేసుకొని గుంపు కార్యాచరణాలను కార్య రూపానికి తేవడం.** |
| ★ తరగతిలో అధ్యాపకుడి సూచనలు ఆలకించడం. | ★ వాడుకలో ఉన్న సరళప్రాసలు, కవితలు వినిపించి మరల అడిగితే చెప్పగలిగే స్థాయికి రావాలి. | ★ ప్రార్థన సమయంలో, నిర్దేశిత ఆటలకు మునుపు తెలిపే మౌఖిక సూచనలు విని అర్థం చేసుకోవడం. | ★ ఆటలు ఆడేటప్పుడు మౌఖిక సూచనలను అర్థం చేసుకొని ఆచరణలో పెట్టడం. | ★ తరగతిలో గుంపు కార్యాచరణాలు నిర్వహించేటపుడు ఇచ్చిన మౌఖిక సూచనలు విని అర్థం చేసుకొని పాటించడం. |
| ★ శౌచాలయానికి వెళ్ళాల్సినపుడు అమ్మాయిలు/అబ్బాయిలు ఏ చిత్రాల/సూచనలను అనుసరించాలో వినిపింపచేయడం. | ★ పరిచిత విషయాలకు సంబంధించిన ప్రశ్నలను విని అర్థం చేసుకోవడం, జవాబులు చెప్పడం రావాలి. | ★ 'పూజ' నిర్వహణలోని విధులను అనుక్రమంలో చేయడానికి మౌఖిక సూచనలు విని గ్రహించడం. | ★ ఇచ్చిన సూచనలను అనుసరించి నిర్దిష్ట కృత్యాలను కార్యరూపానికి తేవడం. | ★ వివిధ సూచనలు అర్థం చేసుకొన్న తరువాత వాటిని ఆచరణలో ఉంచడం. |
| ★ ఆట ఆడించేటపుడు చెప్పే/తెలిపే సూచనలు విని అర్థం చేసుకోవడం. | ★ పిల్లలు, ఉపాధ్యాయులు సంయుక్తంగా రాగయుక్తంగా పాడాలి. పిల్లలచేత ప్రత్యేకంగా పాడించాలి. | ★ వ్యాయామ తరగతిలో, మైదానంలో అనుసరించాల్సిన క్రమాలను విని గ్రహించడం. | ★ సభలు, సమావేశాలు, పాఠశాల వార్షికోత్సవాలు మొదలగు వాటిలో సూచనలను పాటించడం. | ★ ఆటలు, యోగా, ప్రార్థన, తరగతి నిర్వహణయందు ఇచ్చిన మౌఖిక సూచనలను కార్యరూపానికి తీసుకొని రావడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ తరగతిలో ట్రాఫిక్‌కు సంబంధించిన 2/3 నియమాలను చూపి చెప్పినవి విని అర్థం చేసుకోవడం. | ★ పరిచిత పక్షులు, జంతువుల అరుపులతో అభినయం చేయాలి. వాటి చిత్రాలను సేకరించి వాటి అరుపులను పట్టిక చేయించాలి. | | | ★ మౌఖిక సూచనలు విని అభినయం, ఆంగిక ప్రదర్శన, పాడడం, మొదలగు వాటిని స్వంతంగా చేయడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం 4**<br>**పాఠంలోని సరళ వివరాలను గుర్తుచేసుకోవడం.** | **సామర్థ్యం 4**<br>**పాఠ్యాంశంలోని విషయాలను విని క్రమంగా జ్ఞాపకం చేసుకోవడం. విన్న తర్వాత ఏమిటి? ఎలా? ఎందుకు? లాంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం.** | **సామర్థ్యం 4**<br>**చెప్పిన పాఠంలోని ముఖ్యమైన విషయాలను గుర్తించడం.** | **సామర్థ్యం 4**<br>**చెప్పిన పాఠంలోని విషయాలను క్రమం మరియు సంఘటనలకు సంబంధించిన కారణాలను గుర్తించడం.** | **సామర్థ్యం 4**<br>**వినిన విషయాన్ని గ్రహించి అలాగయితే? అలాకాకపోతే? అను ప్రశ్నలకు జవాబులివ్వడం.** |
| ★ తాబేలు–కుందేలు, నక్క–ద్రాక్షపండ్లు, కాకి–కడవలో నీరు వంటివాటిని వినిపించడం. అడిగిన ప్రశ్నలకు స్పందించడం. శిశు ప్రాస గీతాలు అభినయంతో పాడి వినిపించడం. | ★ ఒక పదం తర్వాత వచ్చే ఇంకొక పదం. ఒక పదంలో ఒక అక్షరం తర్వాత వచ్చే మరో అక్షరం ఏదై ఉంటుందని ఆలోచించి పసిగట్టడం తెలియాలి. | ★ చెప్పిన పాఠం విని, ప్రముఖ అంశాలు గుర్తించగలరు. | ★ పాఠంలో వచ్చే సంఘటనలను అనుక్రమంగా చెప్పడం. | ★ ఇచ్చిన విషయాన్ని గ్రహించిన తరువాత అలాగయితే ఎలా? అలాకాకుంటే ఎలా? అను ప్రశ్నలకు జవాబులివ్వడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ జోలపాటను టేప్ ద్వారా వినేటట్లు అవకాశం కల్పించడం. | ★ అంశాలను విన్న తర్వాత అడిగే ఎందుకు? ఏమిటి? ఎలా? ఎప్పుడు? మొదలైన ప్రశ్నలకు జవాబులు చెప్పడం రావాలి. | ★ వినిపించిన శిశుగీతం/పద్యం/కవిత వంటి వాటిలోని ముఖ్యమైన అంశాలను గుర్తించి, మననం చేసుకోగలరు. | ★ పాఠం విన్న తరువాత ఆ సంఘటనలు జరగడానికి గల కారణాలను పట్టీ చేయడం. | ★ అలాకాకుండా ఉంటే ఎలా? అనే ప్రశ్నకు ఊహించి, ఆలోచించి జవాబులివ్వగల సమర్థతను పొందగలగడం. |
| | ★ చూసిన వస్తువులను గురించి సరళంగా రెండు, మూడు (పదాల) వాక్యాలలో చెప్పడం. | ★ వినిపించిన కథలోని నీతిని గ్రహించగలరు. | ★ రుతువులు మొదలైన వాటిని గురించి తెలియజేయడం. | ★ అడిగిన ప్రశ్నలకు కారణ సహితంగా జవాబులివ్వడం. |
| | ★ బడిలో, పరిసరాలలో ఉపాధ్యాయులు, పిల్లల మధ్య జరిగే సంభాషణలను వినడం. | ★ విన్న పాఠంలోగల మానవతా విలువలు, మౌలిక విలువలు గ్రహించగలరు. | ★ నిత్యజీవితంలో వివిధ సందర్భాలలో జరుగు వివిధ సంఘటనలకు కారణాలు వెదకడం. | ★ అడిగిన ప్రశ్నలకు కారణ సహితంగా విశ్లేషించడం. |
| | ★ టి.వి.లో, రేడియోలో ప్రసారమయ్యే సంభాషణలను వినిపించడం. | | | ★ తార్కికంగా ఆలోచించి తీర్మానానికి తీసుకురావడం. |
| | ★ ఇంట్లో అమ్మ–నాన్న, అంగడిలో వ్యాపారి (అమ్మేవాడు)–కొనేవాడు, బస్సులో కండక్టర్–ప్రయాణికుడు ఆసుపత్రి (వైద్యశాల)లో రోగి–డాక్టర్ల మధ్య జరిగే సంభాషణలను విని చెప్పడం రావాలి. | | | |

| | | | | |
|---|---|---|---|---|
| | ★ ఆటలు ఆడేటప్పుడు చెప్పే సూచనలు, విని తగిన విధంగా ఆడాలి–పాడాలి. | | | |
| | ★ అన్నా–చెల్లెలు, అత్త–మామ, అక్క–బావ, అమ్మ–నాన్న మొదలైన వారి మధ్య సంభాషణలు ఎలా ఉంటాయో విని అర్థం చేసుకోవాలి. | | | |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం 5** | **సామర్థ్యం 5** | **సామర్థ్యం 5** | **సామర్థ్యం 5** | **సామర్థ్యం 5** |
| **ఆలకించిన తరువాత ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? వంటి ప్రశ్నలకు జవాబులివ్వడం.** | | **పాఠం విన్న తరువాత ఎందుకు? అను ప్రశ్నకు జవాబు చెప్పగల్గడం.** | **వినిన తరువాత ఎందుకు? ఎలా? లాంటి ప్రశ్నలకు జవాబులివ్వడం.** | |
| ★ ఉడుత ఉడుత ఊచ్, ఎక్కడికెళ్ళా ఊచ్ వంటి పిల్లల పాటలను వినిపించడం. | | ★ పవిత్ర గ్రంథాలలోని కథలు/చిన్న చిన్న అంశాలపై ఎందుకు? అని అడిగే ప్రశ్నలకు జవాబులను గ్రహించగలరు. | ★ పాఠం విన్న తరువాత ఎందుకు? ఎలా? ప్రశ్నలకు వివరంగా జవాబులివ్వడం. | |
| ★ బైబిల్, రామాయణం వంటి వాటి నుండి మరియు సరళ పురాణ కథలను వినిపించడం. | | ★ వినిపించిన దిన నిత్య చర్యలకు సంబం ధించిన అంశాలపై అడిగే ఎందుకు? అను ప్రశ్నలకు | ★ ఒక ఘటన జరగడానికి గల కారణాలను గుర్తించడం. | |

| | | | | |
|---|---|---|---|---|
| | | జవాబునివ్వగలిగే సామర్థ్యం పొందగలరు. | | |
| ★ టి.వి./వి.సి.డి./డి.వి.డి.లో చోట భీమ్, కృష్ణ, బాల హనుమాన్, Pogoలోని Cartoon బొమ్మల ఎపిసోడ్స్ చూపించడం. | | ★ తన చుట్టూ జరుగుతున్న మార్పులను గురించి విని, గ్రహించి ఎందుకు? అని అడిగే ప్రశ్నలకు జవాబునివ్వగలరు. | ★ కథ, కవిత, పద్య రూపాలలో చెప్పడం. | |
| ★ ప్రసిద్ధ చలన చిత్రాలలోని Popular Dialogues వినిపించడం లేదా టీచరు లేదా విద్యార్థుల చేత అభినయింప చేయడం. | | | ★ పద్యం సారాంశం చెప్పడం. | |
| ★ దృశ్యరూపంలో ఉన్న పిల్లల పాటలను ప్రదర్శించడం. | | | | |
| ★ రామాయణ, మహాభారత, భాగవతాలలో సరళమైన పద్యాలను వినిపించి అర్థాలను విడమరచి చెప్పడం. | | | | |

క్షేత్రం : భాషణం　　విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు　　**విషయం : ప్రథమ భాష తెలుగు**

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం 1**<br>**సరళ వాక్యాలను పునరుచ్చరించడం** | **సామర్థ్యం 1**<br>**భాషలోని అన్ని స్వరాలను ఉచ్చరించడం, ప్రాస పదాలను ఉచ్చరించడం, వస్తువులను, స్థలాలను గురించి సంభాషించడం.** | **సామర్థ్యం 1**<br>**సరైన ఉచ్చారణతో మాటలాడడం.** | **సామర్థ్యం 1**<br>**అనర్గళంగా మాట్లాడడం.** | **సామర్థ్యం 1**<br>**పరిచిత విషయాల గురించి అనర్గళంగాను, సహజంగాను మాట్లాడడం.** |
| ★ బడి ప్రార్థనను పిల్లలచేత అనుకరింపచేయడం. | ★ భాషలోని అ నుండి క్ష వరకు గల అన్ని స్వరాలను దోషం లేకుండా చెప్పడం. | ★ నల్లబల్లపై రాసిన సంయుక్తాక్షరాలు, ద్విత్వాక్షరాల పదాలుగల వాక్యాలతో మాట్లాడించడం. | ★ చదివిన వినిన (నాటకం యొక్క) వాటి ముఖ్యాంశాలను చెప్పడం. | ★ పాఠంలో చెప్పిన పరిచిత వస్తువులకు సంబంధించే విధంగా మాట్లాడడం. |
| ★ చిన్న చిన్న ప్రార్థనా శ్లోకాలు (శుక్లాంబరధరం) చెప్పి వారిచేత చెప్పించడం. | ★ ప్రార్థన, కన్నడ నాడగీతం, జాతీయ గీతం, శైశవ గీతాలు, బాలగేయాలు, అభినయ గీతాలు చెప్పాలి, చెప్పించాలి. | ★ పరిచిత, సరళ అంశాలపై మాట్లాడించడం. | ★ నాటకంలోని సంభాషణలను అనర్గళంగా చెప్పడం. | ★ పరిచిత విషయాలకు సంబంధించిన వివరాలను పట్టిక చేయడం. |
| ★ పాఠంలోని సామెతలు, జాతీయాలు, సందర్భవాక్యాలు పలికించడం. | ★ నీతి వాక్యాలు, సులభ సామెతలు, జాతీయాలు, వేమన పద్యాల్లో సరళమైనవి చెప్పగలగాలి. | ★అధ్యాపకుడు/ధ్వనిముద్రికలలోని విషయాలను విని సరైన ఉచ్చారణతో మాట్లాడడం. | ★ ఇచ్చిన విషయాన్ని గురించి అనర్గళంగా మాట్లాడడం. | ★ పట్టిక చేసిన వివరాలను క్రమబద్ధంగా అమర్చుకొనడం. |
| ★ P.Edn.,/Drill తరగతిలో చెప్పే మాటలను (Left turn/Right turn) అలాగే పలకించడం. | | ★ పౌరాణిక పాత్రల సంభాషణలను విని, సరైన ఉచ్చారణతో మాట్లాడడం. | ★ చూచిన విషయం గురించి సంభాషించడం. | ★ పరిచిత విషయాలను గురించి అనర్గళంగా మాట్లాడడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ Action/క్రియా చర్యలు చేయగా గమనించి వాటికి మాటల రూపంతో చెప్పడం (Ex.: Readingగా నటిస్తే అతడు చదువుతున్నాడు అంటారు) | | ★ ఏక పాత్రాభినయంతో రెండు పాత్రలను సరైన ఉచ్ఛారణతో మాట్లాడడం. | ★ సంభాషించేటప్పుడు విషయాన్ని అనర్గళంగా వివరించడం. | ★ పాఠంలో చెప్పబడిన సామెతలు, జాతీయాలు, పొడుపుకథలు వీటిని గురించి అనర్గళంగా మాట్లాడడం. |
| | | ★ కన్నడ నాడగీతం, జాతీయగీతం సరైన ఉచ్ఛారణతో పాడడం. | | ★ నాటకంలోని ముఖ్య పాత్రలు గురించి మాట్లాడడం. |
| | | | | ★ నాటకంలోని సన్నివేశాన్ని వివరించడం. |
| | | | | ★ ఇచ్చిన శీర్షిక గురించి లేదా ఇచ్చిన విషయంలోని పాత్ర గురించి అనర్గళంగా మాట్లాడడం. |
| | | | | ★ తరగతిలో జరిగే సంభాషణ, సంవాదాలలో పాల్గొని మాట్లాడడం. |
| | | | | ★ దిననిత్య సన్నివేశాలలో జరిగే ఘటనలను, సన్నివేశాలను వివరించడం. |
| | | | | ★ సామెతలను విస్తరించి మాట్లాడడం. |
| | | | | ★ చర్చాపోటీలలో పాల్గొనడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 2**<br>**సరళ ప్రాసలు, పద్యాలు మరియు పాటలను హావభావ అభినయంతో సామూహికంగా పాడడం.** | **సామర్థ్యం : 2**<br>**పాటలు, పదాలు, పద్యాలను సామూహికంగా పాడడం-ఒక్కొక్కరుగా పాడటం. వస్తువులను, స్థలాలను గురించి సంభాషించడం.** | **సామర్థ్యం : 2**<br>**సరైన స్వరభేదంతో, ఆంగికాభినయంతో తెలిసిన చిన్న కథలను చెప్పడం.** | **సామర్థ్యం : 2**<br>**తప్పులు లేకుండా (సమర్పకంగా) కంఠస్థం చేసినదాన్ని ఒప్పించడం.** | **సామర్థ్యం : 2**<br>**సన్నివేశాలు మరియు సంఘటనలు వివరించడం.** |
| ★ సరళమైన శిశుగీతాలను పాడి, సామూహికంగా పాడించడం. (★ కాకి ఒకటి నీళ్ళకై.... శిశు అభినయ గీతాన్ని విని సామూహికంగా పాడడం.) | ★ పాటలు, పద్యాలు, గేయాలను గుంపుగా పాడటం పిల్లలు ఒక్కొక్కరుగా పాడి నలుగురిలో భయం (ఒణుకు) లేకుండా (ధైర్యంగా) పాడడం, మాట్లాడం రావాలి. | ★ పాఠంలో వచ్చెడి(తండ్రి-కొడుకు, కుందేలు-తాబేలు, సింహం-కుందేలు) రెండు పాత్రలను ఏక పాత్రాభినయం ద్వారా మాట్లాడడం. | ★ పద్యాన్ని రాగయుక్తంగా ఒప్పించడం. | ★ విద్యార్థులు తాము విన్నది లేదా చూసిన సన్నివేశం, ఘటనలను అర్థం చేసుకొని వారే వివరించి చెప్పే సామర్థ్యాన్ని పొందడం. |
| ★ శుక్లాంబరధరమ్.. శ్లోకాన్ని సామూహికంగా భక్తిభావంతో పాడించడం. | ★ ప్రతి (దిన) నిత్యం ఉపయోగించే వస్తువులను గురించి ఒకటి రెండు వాక్యాలలో మాట్లాడాలి. | ★ వీధిలో, ఇంట్లో చూసిన, వినిన తెలిసిన సంఘటనలను సరైన స్వరభేదం ఆంగికాభినయం ద్వారా మాట్లాడడం. | ★ పద్యంలోని ముఖ్యాంశాలను గుర్తించి చెప్పడం. | ★ కథలు చెప్పించడం. |
| వేమన/సుమతి/సుభాషితాలు/పద్యాలు చెప్పగలరు. | ★ వ్యవసాయ పనిముట్లను గూర్చి పెద్దలను అడిగి తెలుసుకోవడం. | ★ వ్యక్తులు, పాత్రలు, శబ్దాలను అనుకరణ ద్వారా మాట్లాడడం. | ★ పద్య సారాంశాన్ని సరళ వాక్యాల ద్వారా చెప్పడం. | ★ ఒక సన్నివేశం కల్పించి దాన్ని గురించి మాట్లాడడం. |
| ★ కూనలమ్మ పదాలు, జోల పాటలు, సామూహికంగా అభినయిస్తూ పాడుతారు. | ★ ఇల్లు, ఊరు, బడి, పాఠశాల మొదలైన సన్నివేశాలను గురించి సంభాషించ గలగాలి. | ★ ఇంట్లో పెద్దలద్వారా విన్న కథలను తరగతిలో సరైన స్వరభేదం, ఆంగికాభినయంతో మాట్లాడడం. | ★ సంఘటనలను స్పష్టంగా చెప్పడం. | ★ ఉపాధ్యాయులు చెప్పిన కథను తిరిగి అదే విధంగా చెప్పడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ సరళ ప్రాసలు, పద్యాలు, పాటలు పాడి ఆనందిస్తారు. | ★ నిత్య కృత్యాలకు సంబంధించిన తిండి, బట్ట, ఇల్లు, విద్య, బంధుత్వాలు, వంటి అంశాలపై ప్రశ్నలడిగితే జవాబులు చెప్పాలి. | | | ★ ఊహించి కథ చెప్పే సృ జనాత్మకతను ప్రోత్సహించడం. |
| ★ ఒక్కొక్కరిగా, గుంపులో వారికి తెలిసిన పద్యం/పాట అభినయిస్తూ చెప్తారు/పాడుతారు. | ★ పరిచిత సన్నివేశాలు, సంఘటనలను గురించి ప్రశ్నలడిగే చొరవ రావాలి. | | | ★ దృశ్య/శ్రవ్య మాధ్యమాలలో ప్రసారమయ్యే నాటకాలు, కథలు, (పంచతంత్ర కథలు, రామాయణం మొ॥) గురించి సంభాషణలు జరపడం. వాటిని వివరించి చెప్పమనడం. |
| | ★ కులవృత్తులను గురించి మాట్లాడం. | | | ★ దిన, వార పత్రికలలో ప్రకటింపబడిన విషయాలు, నాటకాలు, సంఘటనలు గురించి సంభాషణ జరపడం, వివరించమనడం. |
| | | | | ★ ఊహా కల్పన, అభివ్యక్తి, ఆలోచనాశక్తి, తార్కిక చింతన, వాక్య రచన మొదలగు సామర్థ్యాలు పెంపొందించుకొనడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 3**<br>**సరళ వాక్యాలను పునరుచ్ఛరించడం** | **సామర్థ్యం : 3**<br>**పరిసరంలోని వస్తువులను గురించిన సరళ ప్రశ్నలకు జవాబులివ్వడం. ఇల్లు, బడిలోని సన్నివేశాలు, సంఘటనలకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులివ్వడం.** | **సామర్థ్యం : 3**<br>**పరిచిత వస్తువుల గురించి వివరించడం.** | **సామర్థ్యం : 3**<br>**అపరిచిత వస్తువుల గురించి వివరించుట.** | **సామర్థ్యం : 3**<br>**నాటకం మరియు చర్చా పోటీలలో పాల్గొనడం.** |
| ★ బడి ప్రార్థనను పిల్లలచేత అనుకరింపచేయడం. | ★ విహారయాత్ర, సంత, బస్టాండు, రైలుస్టేషను, పల్లె, పట్టణం, చెరువు మొదలైన విషయాలకు సంబంధించి పిల్లలు సరళవాక్యాలతో మాట్లాడగలగాలి. | ★ పరిచిత వస్తువుల పేర్లు, రంగు, ఉపయోగం అవసరం గురించి చెప్పగలరు. | ★ నిర్దేశించిన కార్యానికి ఇచ్చిన వస్తుల గురించి వివరాలను సంగ్రహించడం. | ★ తరగతిలో జరిగే చర్చలలో పాల్గొనడం. |
| ★ చిన్న చిన్న ప్రార్థనా శ్లోకాలు (శుక్లాంబరధరం) చెప్పి వారిచేత చెప్పించడం. | ★ ప్రశ్నలడిగితే సంబంధించిన విషయాలపై జవాబులు చెప్పాలి. | ★ తమ పరిసరంలోని వృత్తుల (బుట్టలు, చాపల అల్లిక) గురించి వివరంగా చెప్పడం. | ★ విషయ సంగ్రహానికి కావలసిన విధానాలను తెలుసుకుంటారు. | ★ ఇచ్చిన శీర్షికపై పర, విరుద్ధంగా మాట్లాడడం. |
| ★ పాఠంలోని సామెతలు, జాతీయాలు, సందర్భవాక్యాలు పలికించడం. | ★ ఇంట్లో, ఊళ్లో జరిగే పండుగలు, ఆటలు, జాతరలు, ఉత్సవాలను, పెళ్లిళ్లు లాంటి వాటిని చూసి అందుకు సంబంధించిన విషయాలను గురించిన ప్రశ్నలకు జవాబులివ్వగలగాలి. | ★ ఇంట్లోని/బడిలోని వాతావరణంలోని పరిచిత వస్తువుల గురించి మాటలాడ్డం. | ★ సంగ్రహించిన వివరాలను సక్రమంగా పట్టిక చేస్తారు. | ★ పాఠశాల సభలు సమావేశాలలో జరుగు చర్చా పోటీలలో పాల్గొనడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ P.Edn.,/Drill తరగతిలో చెప్పే మాటలను (Left turn/Right turn) అలాగే పలకించడం. | | ★ ఒక వస్తువును మరొక రీతి ఎలా ఉపయోగించవచ్చో వివరించగలరు. | ★ సంగ్రహించి వివరాలను అనర్గళంగా వివరిస్తారు. | ★ శీర్షికకు సంబంధించిన వివరాలను సేకరించడం. |
| ★ Action/క్రియా చర్యలు చేయగా గమనించి వాటికి మాటల రూపంతో చెప్పడం (Ex.: Readingగా నటిస్తే అతడు చదువుతున్నాడు అంటారు) | | ★ తమకిష్టమైన తినుబండారాలు, పండుగలు గురించి వివరించడం. | ★ పట్టీ చేసిన వస్తువులను క్రమంగా వివరిస్తారు. | ★ పాఠం చదివిన తరువాత పాఠ్య సారాంశాన్ని నాటక రూపంలో అభినయించడం. |
| | | | | ★ సాంస్కృతిక పోటీలలోని నాటకాలు చర్చా స్పర్ధలలో పాల్గొను సామర్థ్యం పొందగలరు. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 4** **సరళ ప్రాసలు, పద్యాలు మరియు పాటలను హావభావ అభినయంతో సామూహికంగా పాడడం.** | **సామర్థ్యం : 4** **పరిచయమున్న వస్తువుల వివరాలను అడిగి మాట్లాడించడం. ప్రశ్నించే కౌశలాన్ని పెంపొందించడం.** | **సామర్థ్యం : 4** **తరగతిలో జరిగె సంవాదాలలో పాల్గొనడం.** | **సామర్థ్యం : 4** **తరగతిలో జరిగే సులభ సంవాదనలు మరియు చర్చలలో పాల్గొనడం.** | **సామర్థ్యం : 4** **సన్నివేశానికి తగినట్లుగా వ్యవహారిక భాష మరియు గ్రాంథిక భాషను ఉపయోగించడం.** |
| ★ సరళమైన శిశుగీతాలను పాడి, సామూహికంగా పాడించడం. (★ కాకి ఒకటి నీళ్ళకై.... శిశు అభినయ గీతాన్ని విని సామూహికంగా పాడడం.) | ★ ఐదారు వాక్యాల కథలు చెప్పి అందులో వచ్చే పాత్రలు, సన్నివేశాలను గురించి ప్రశ్నలడిగితే జవాబులు చెప్పగలగాలి. | ★ తరగతిలో ఏర్పాటు చేసే సంవాదాలలో సక్రియంగా పాల్గొని మాట్లాడుదురు. | ★ సంవాదం మరియు చర్చలకు ఉన్న వ్యత్యాసాన్ని చెప్పగలరు. | ★ వ్యవహారిక భాషకు, గ్రాంథిక భాషకు గల వ్యత్యాసాన్ని గుర్తించడం. |
| ★ శుక్లాంబరధరమ్.. శ్లోకాన్ని సామూహికంగా భక్తిభావంతో పాడించడం. | ★ అడిగే ప్రశ్నలకు ''అవును-కాదు'' అనే జవాబులు ఇవ్వగలగాలి. | ★ సాంస్కృతిక పోటీలలో ఏర్పాటు చేసిన సంవాదాలలో పాల్గొందురు. | ★ ఇచ్చిన విషయానికి సంబంధించిన చర్చలో పాల్గొంటారు. | ★ గద్యం/పద్య భాగాలలో ఉపయోగించిన వ్యవహార భాషా పదాలను చెప్పడం. |
| ★వేమన/సుమతి/సుభాషితాలు/ పద్యాలు చెప్పగలరు. | ★ పిల్లల చుట్టు పక్కల, పరిసరాలపై ఎందుకు? ఏమిటి? ఎలా? లాంటి ప్రశ్నలడిగే విధంగా పిల్లలు తయారు కావాలి. | ★ ఇతరుల సంవాదాలను విని, అర్థం చేసుకుని, తరగతిలో మాట్లాడుదురు. | ★ సంవాదంయొక్క సన్నివేశాల సందర్భాన్ని గ్రహించి పాల్గొంటారు. | ★ వ్యవహారిక భాషలోని పదాలకు గ్రాంథిక భాష పదాలు చెప్పడం. |
| ★ కూనలమ్మ పదాలు, జోల పాటలు, సామూహికంగా అభినయిస్తూ పాడుతారు. | ★ వస్తువులు, పక్షులు, పూలు, జంతువుల, బొమ్మలు చూసి సరళ వాక్యాలలో చెప్పగలగాలి. | ★ ఇతరులు మాట్లాడేటపుడు విని, సక్రియంగా పాల్గొంటారు. | ★ తరగతిలో జరిగే సంవాద చర్చలో సక్రమంగా పాల్గొంటారు. | ★ వ్యవహారిక భాష కలిగి ఉన్న జానపద పాటలు, వేమన పద్యాలు గురించి తెలుసుకోవడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ సరళ ప్రాసలు, పద్యాలు, పాటలు పాడి ఆనందిస్తారు. | ★ కథా చిత్రాలను చూసి సరళ వాక్యాలలో కథలు చెప్పగలగాలి. | | | ★ వ్యాసరచన, లేఖలు, కథ, కవితా రచనలలో గ్రాంథిక భాషను ఉపయోగించడం. |
| ★ ఒక్కొక్కరిగా, గుంపులో వారికి తెలిసిన పద్యం/పాట అభినయిస్తూ చెప్తారు/ పాడుతారు. | | | | |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 5** **సరళ ప్రశ్నలకు అవును/కాదు అనుట ద్వారా జవాబుచెప్పడం.** | **సామర్థ్యం : 5** **పిల్లలు భాషను అన్వయం చేసుకొని మాట్లాడడం, రాయడం. గౌరవంగా మాట్లాడటం.** | **సామర్థ్యం : 5** **గుంపులో మాట్లాడేటప్పుడు వంతును అనుసరించడం.** | **సామర్థ్యం : 5** **వాడుక భాష మరియు గ్రాంథిక భాషల మధ్యగల తేడాలను తెలుసుకొనుట.** | |
| ★ నిత్య కృత్యాలకు సంబంధించిన విషయాలపై (తిండి, బట్ట, బంధుత్వం మొ॥) ప్రశ్నలు అడగడం, జవాబులు రాబట్టడం. | ★ తల్లిదండ్రులతో వినయంగా మాట్లాడటం. | ★ అధ్యాపకుడు అడిగే ప్రశ్నలకు తనవంతు వచ్చినపుడు మాట్లాడడం. | ★ గద్యం, పద్య భాగాలలో ఉపయోగించిన వాడుక భాషా పదాలను చెప్పగలరు. | |
| ★ కూరగాయలు/పండ్లు/ వాహనాలు/ చెట్లు గురించి పిల్లల అవగాహనపై ప్రశ్నించి జవాబులు చెప్పించడం. | ★ ఇంట్లో అక్క, అన్న, చెల్లి, తాత, అవ్వలాంటి వాళ్లతో వినయంగా మర్యాదగా మాట్లాడటం రావాలి. | ★ పాత్ర పోషణ/నాటకంలో పాల్గొన్నపుడు తన వంతు వచ్చినపుడు మాట్లాడుదురు. | ★ వాడుక భాషా పదాలను చెప్పగలరు. | |
| ★ పౌరాణిక/జానపద సినిమాల్లోని పాపులర్ డైలాగ్స్, పాటలు, హీరో, వంటి అంశాలపై ప్రశ్నలడిగి జవాబు రాబట్టడం. | ★ గురువులు, స్నేహితులు, పెద్దలతో మాట్లాడే విధానం తెలిసి ఉండాలి. | ★ సంవాదాలలో/చర్చలలో పాల్గొన్నపుడు తనవంతు ప్రకారం మాట్లాడుతారు. | ★ గ్రాంథిక భాషా పదాలను చెప్పగలరు. | |

| | | | | |
|---|---|---|---|---|
| ★ నిజ వస్తువులకు–మిథ్యా సంబంధం vise versa పై ప్రశ్నలు వేయడం. | ★ సంభాషణల్లో వినయంగా మాట్లాడటం, గౌరవవాచకాలు ఉపయోగించడం, మాట్లాడటం తెలిసి ఉండాలి. | ★ పాఠంలోని పాత్రలను అభినయించేటపుడు తనవంతు ప్రకారం మాట్లాడగలరు. | ★ గ్రాంథిక భాషయొక్క లక్షణాలను చెప్పగలరు. | |
| ★ పౌరాణిక/చారిత్రక పాత్రల వైశిష్ట్యం తెలిపి పిల్లల చేత అభినయింప జేయటం. | ★ ఏకవచన, బహువచన పదాలను గుర్తించి చెప్పడం. | ★ సన్నివేశంలోని ఘటనలను అనుక్రమంగా చెప్పేటపుడు తనవంతును అనుసరించి మాట్లాడగలరు. | ★ వాడుక భాష, గ్రాంథిక భాషల తేడాలను తెలుసుకొని మాట్లాడడం. | |
| ★ వాస్తవిక–అవాస్తవిక అంశాలను తెలపడం. | ★ స్త్రీలింగ పుంలింగ పదాలను గుర్తించి చెప్పడం. | | | |
| | ★ వ్యతిరేక పదాలు చెప్పడం. | | | |
| | ★ విన్న సంఘటనలను క్రమంగా జ్ఞాపకం చేసుకొని పునరుచ్చరించడం. | | | |
| | ★ అభినయ గీతాలను చిన్న చిన్న శిశుగేయాలను, బాలగేయాలను, కథాగేయాలను కంఠపాఠం చేయడం, రాగయుక్తంగా పాడడం. | | | |
| | ★ వాచనాపఠనం చేయడం అప్పుడు ఉచ్చారణా దోషాలను గుర్తుపెట్టుకోవడం. | | | |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 6**<br>**ప్రశ్నించే కౌశల్యం పెంచుకోవడం.** | | **సామర్థ్యం : 6** | | |
| ★ చిన్న చిన్న కథలు చెప్పి (ఆసక్తిరేకెత్తించే కూతూహలం కల్గించే) ప్రశ్నలడగటానికి ప్రోత్సహించడం. | | | | |
| ★ చుట్టుపక్కల పరిసరాలపై ప్రశ్నించే విధంగా ప్రోత్సహించడం. | | | | |
| ★ వారి అనుభూతులపై (సంతోషం, దుఃఖం, బాధ, అసహనం మొ॥) ప్రశ్నించే వాతావరణం కల్పించడం. | | | | |
| ★ ఇతర భాషా కథలు/చిత్రాలు/Animation దృశ్యాలు వీక్షింపజేసి ప్రశ్నించడానికి పురమాయించడం. | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| ★ Mobile/Computer/Calculator వంటి పరికరాలు/యంత్రాలను/బొమ్మలు వీక్షింపచేసి, ప్రశ్నింపచేసి జవాబులివ్వాలి. | | | | |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 7 వినయ పూర్వకంగా మాటలాడడం.** | **సామర్థ్యం : 7** | **సామర్థ్యం : 7** | **సామర్థ్యం : 7** | **సామర్థ్యం : 7** |
| ★ వినయంగా మాటలాడుట ప్రయోజనం తెలపాలి. | | | | |
| ★ ఇంట్లో తల్లిదండ్రులు, పెద్దలతో వినయంతో మాట్లాడే విధానం నేర్పడం ధృవీకరించుకోవడం. | | | | |
| ★ గురువులతో మాట్లాడే విధానం తెల్పడం. స్నేహితులతో మెలిగే/మాట్లాడే విధానం ధృవీకరించుకోవడం. | | | | |
| ★ సరళమైన చిన్న కథనాలు/పాత్రలద్వారా మాటలాడించడం. | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| ★ బంధువులను ఇతరులకు పరిచయం చేయడం. | | | | |
| ★ తరగతిలోని విద్యార్థులతో ఇల్లు, బడి, స్నేహితులు, బంధువులు, పాత్రలు వేయించి వారితో వినయపూర్వకంగా మాట్లాడేలాచేసి వారితో నటింపచేయడం. | | | | |
| ★ వినయపూర్వక ప్రవర్తనగల పాత్రల కథానికలు/చిత్రాలు/సన్నివేశాలను ప్రదర్శింపచేయడం. | | | | |

**క్షేత్రం : పఠనం** **విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు** **విషయం : ప్రథమ భాష తెలుగు**

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| సామర్థ్యం : 1<br>అక్షరమాలలోని అక్షరాలు, గుణింతాక్షరాలను విడివిడిగాను, అనుక్రమంగాను గుర్తించడం. | సామర్థ్యం : 1<br>హ్రస్వాక్షరాలు, దీర్ఘాక్షరాలు చదవడం, గుర్తించడం. సంయుక్తాక్షరాలు గుర్తించి | సామర్థ్యం : 1<br>సూచనా ఫలకాలలోని సరళ సూచనలను చదవడం. | సామర్థ్యం : 1<br>వినోద చిత్రాలను మరియు గోడల మీద అంటించిన పత్రాలను చదువుట. | సామర్థ్యం : 1<br>చిత్రకథ, భిత్తిపత్రాలు (వాల్‌పోస్టర్స్) చదవడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | **చదవడం. ద్విత్వాక్షరాలను గుర్తించడం.** | | | |
| ★ తెలుగు అక్షరమాలలోని అక్షరాలను అక్కడక్కడా, క్రమరహితంగా అన్నీ అటు, ఇటు కూడా గుర్తించి చదవడం. | ★ పాఠ్యాంశంలలోని హ్రస్వాక్షరాలను, ద్విత్త్వాక్షరాలను గుర్తించడం, చదవడం రావాలి. | ★ బడిలోని సూచనా ఫలకంలోని సరళ సూచనా అంశాలను అర్థం చేసుకుని చదవగలరు. | ★ చిత్రాలతో సహా వినోద కథలను చదివి అర్థం చేసుకొనుట. | ★ ఇచ్చిన చిత్రం చూసి వర్ణించి చెప్పడం. |
| ★ గుణింతాక్షరాలను పదాలలో గుర్తించి చదవగల్గడం. | ★ మెరపు అట్టలలోని పదాల పేర్లు, రంగుల పేర్లు, జంతువుల పేర్లు చదవగలగాలి. | ★ గుడిలోని సూచనా ఫలకంలోని సేవా వివరాలు చదవగలరు. | ★ బాల వినోదం, బాలమిత్ర, బాల మంగళ, చందమామ లాంటి పుస్తకాలను చదవడం. | ★ చిత్రం చూసి కథ చెప్పడం. |
| ★ పరిచిత వస్తువులకు అక్షరాలను చెప్పగల్గడం/చదవడం. | ★ ఉపాధ్యాయులు మాదరిగా చదివి అలాగే పిల్లల చేత చదివించడం. | ★ అంగళ్ళవద్ద, హోటల్ మెను, పళ్ళరసం అంగళవద్ద, హాస్కామ్‌ల వద్దగల సూచనా ఫలకాలలోని వివరాలు చదవగలరు. | ★ ఆరోగ్య శాఖ, విద్యా శాఖ మొదలైన శాఖలకు సంబంధించిన బొమ్మల పత్రాలను చదవడం. | ★ చిత్రాలు జోడించి కథ చెప్పడం. |
| ★ చిత్రసహిత పదాలను, పద చిత్రాలను చదవగల్గడం. | ★ అభినయ గేయాలు, శిశుప్రాస గేయాలు చదవడం, సామెతలు, సూక్తులు చదవడం, నీతివాక్యాలు చదవడం రావాలి. | ★ బస్టాండులలో సేవా వివరాలను రాసిన సూచనాఫలకాలను చదవగలరు. | ★ సులభకరమైన ప్రకటనలను చదవడం. | ★ భిత్తిపత్రాలు చదవడం. |
| ★ బడి, ఇంటి పరిసరంలోని వస్తువుల పేర్లు గుర్తించి వాటిలోగల అక్షరాలు/గుణింతాక్షరాలను చదవడం. | ★ సరళ వాక్యాలతో కూడిన కథలు, పండుగలను గురించిన వివరాలను చదవడం. | | ★ వ్యంగ్య చిత్రాలను చూచి చదవడం. | ★ సినిమా పోస్టర్స్, దినపత్రిక, వారపత్రికలు మొదలైన వాటిని చదవడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | ★ కరపత్రాలు, పెండ్లి పత్రికలు, ఆహ్వాన పత్రికలు చదవడం. |
| | | | | ★ ప్రకటనా పత్రికలు చదివి అర్థం చేసుకోవడం. |
| | | | | ★ బస్టాండు, రైల్వే స్టేషను, హాస్పిటల్, అంగళ్ళు మొదలైన స్థలాలలో రాయబడిన, అంటించిన సూచనా ఫలకాలు చదివి అర్థం చేసుకొని అనుసరించడం. |
| | | | | ★ పత్రికలలో ప్రకటింపబడిన చిత్రకథలు, కార్టూను కథలు చదివి పఠనా శక్తిని, వీక్షణా సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 2**<br>**నల్లబల్లపై, మెరుపు అట్టలపై రాసిన చేతిరాత మరియు ముద్రిత పెద్ద పెద్ద అక్షరాలను చదవడం.** | **సామర్థ్యం : 2**<br>**ముద్రితాక్షరాలను చూసి చదవడం, ప్రాస పదాలు, రెండక్షరాల పదాలు, మూడక్షరాల పదాలు, సరళ పదాలు చదవడం.** | **సామర్థ్యం : 2**<br>**సహ విద్యార్థిని, విద్యార్థుల రాతలను చదవడం.** | **సామర్థ్యం : 2**<br>**చేతిరాత పత్రాలు మరియు ఇతరులు రాసిన పత్రాలను చదవడం.** | **సామర్థ్యం : 2**<br>**చేతిరాతలు మరియు ముద్రించిన విషయాలను అనర్గళంగా చదవడం.** |
| ★ అక్షరమాలలో అక్షరాలన్నిటిని గుర్తించి, చదవడం. | ★ చిత్రసహిత చిన్న కథలను, పిల్లల కథలు, జానపద కథలను చదవడం. | ★ తరగతిలో విద్యార్థుల చేతిరాతలను పరస్పరం చదువుదురు. | ★ లేఖలు చదువుట. | ★ తమ స్నేహితులు, బంధువులు రాసిన లేఖలు చదవడం. |
| ★ తన వీపుపై వేలితో రాసిన అక్షరాన్ని గ్రహించి చదవడం/చెప్పడం. | ★ దినపత్రికలలోని ప్రధాన శీర్షికలు, ఉప శీర్షికలు చదవడం. | ★ కింది, పై తరగతుల విద్యార్థుల నోటు పుస్తకాలను చదువుదురు. | ★ ప్రసిద్ధ కవుల చేతిరాతలను చదువుట. | ★ గొప్ప గొప్ప కవులు రాసిన కవితలు, పద్యాలు, గద్యాన్ని చదవడం. |
| ★ గాలిలో రాసే అక్షరాలను గుర్తించి చదవడం. | ★ పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు, పత్రికలలోని పదబంధాలు, ఖాళీలు పూరించడం. ఆలోచించి జవాబులు గుర్తించడం. | ★ నల్లబల్లపై సహ విద్యార్థుల రాతలను చదువుదురు. | ★ సుందరమైన చేతిరాతను చదువుట. | ★ ముద్రించిన పెండ్లి పత్రికలు, ఆహ్వాన పత్రికలు, ప్రకటనా పత్రాలు చదవడం. |
| ★ డై/అచ్చులు/పురికోస/ దారాలతో చేసిన అక్షరాలను కళ్ళుమూసుకుని స్పర్శించి చదవగల్గడం. | | ★ ఇసుక/మట్టిలో సహ విద్యార్థుల రాతలను చదవడం. | ★ సుందరమైన చేతిరాత లక్షణాలను గుర్తించుట. | ★ పద్యాలు, కవితలు, గేయాలు రాగయుక్తంగా పాడడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ నల్లబల్లపై అధ్యాపకుడు/ మిత్రులు రాసే పదాలు/అక్షరాలు చదవడం. | | ★ గాలిలో వేలితో నిదానంగా రాసే అక్షరాలు/2-3 అక్షరాల పదాలను చదువుదురు. | ★ తల్లి తండ్రుల, అక్క, అన్నల చేతిరాతను చదువుట. | ★ గద్య, పద్య భాగాల సారాంశాన్ని ఏకధాటిగా చదవడం. |
| ★ ఒక పదం చెప్పి ఆది/అంత్యాక్షరంతో కొత్తపదాన్ని మెరుపు అట్ట లేదా నల్లబల్లపై ఉండటాన్ని గుర్తించి చదవడం. (పదం బదులు చిత్రం అయినా ఉండవచ్చు) | | | ★ జాబులను సెలవు పత్రాలను మొదలగు వాటిని చదువుట. | ★ పద్యాలను చదివి వాటి భావాన్ని అర్థం చేసుకోవడం. |
| ★ వార్తాపత్రికలు/వారపత్రికల శీర్షికలలోని పెద్ద అక్షరాలు చదవడం. | | | ★ ఇతరుల చేతిరాతను స్పష్టంగా చదువుట. | ★ ప్రసిద్ధ వ్యక్తుల జీవిత చరిత్రలు, శాస్త్రవేత్తల ఆవిష్కరణలు గురించి చదివి తెలుసుకొనడం. |
| ★ అంగళ్ళు/కచేరీల బోర్డుల మీద ఉన్న వాటి పేర్లలోని అక్షరాలను చదవడం. | | | | ★ చందమామ, బాలమిత్ర లాంటి కథల పుస్తకాలను చదివి అర్థం చేసుకోవడం. |
| | | | | ★ ధారాళంగా చదివేటపుడు, విరామ చిహ్నాల ప్రాముఖ్యత, స్వరంయొక్క హెచ్చుతగ్గులు తెలుసకోవడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 3**<br>**మూడక్షరాలకు మించని సరళమైన మరియు తెలిసిన పదాలను చిగ్గరగా చదవడం.** | **సామర్థ్యం : 3**<br>**పాటలు, అభినయగీతాలు, వాచనాపఠనం. సరళ వాక్యాలు గట్టిగా చదవడం. అయిదారు వాక్యాల కథలు, చదవడం.** | **సామర్థ్యం : 3**<br>**సరళ రచనా కథా పుస్తకాలు, పిల్లల పుస్తకాలు చదవడం.** | **సామర్థ్యం : 3**<br>**పిల్లలు వార్తపత్రికలు, దినపత్రికలను చదువుట.** | **సామర్థ్యం : 3**<br>**పాఠ్యపుస్తకాన్ని చదివిన తరువాత అడిగిన ప్రశ్నలకు జవాబివ్వడం.** |
| ★ నల్లబల్లపై రాసిన పదాలనుండి మూడక్షరాల పదాలే గుర్తించి, పుస్తకంలో నకలు/కాపి చేసుకుని ఎలుగెత్తి చదవడం. | ★ స్పష్ట ఉచ్ఛారణతో చదవడం రావాలి. | ★ పంచతంత్ర కథలు, శిశుగీతాల పుస్తకాలు చదవగలరు. | ★ పత్రికలను, లేఖ, కథ, ప్రాస గీతాలను చదువుట. | ★ గద్య, పద్య భాగాలను చదివిన తరువాత అడిగిన ప్రశ్నలకు జవాబులివ్వడం. |
| ★ స్నేహితులలో మూడక్షరాల పేరుగల వారిని గుర్తించి చదవడం. | ★ హెచ్చు తగ్గు స్వరాలు గుర్తించి చదవడం. | ★ కింది తరగతి పాఠ్యపుస్తకంలోని కథలను చదువుదురు. | ★ పిల్లల కథలు, ప్రాస గీతాలు, మనోరంజన చిత్రకథలను చదువుట. | ★ పాఠం చదివిన తరువాత ఎందుకు? ఎలా? అలాగైతే! అలాకాకపోతే మొదలైన ప్రశ్నలకు జవాబులివ్వడం. |
| ★ పండ్లు/కూరగాయలు /వాహనాలు /విత్తనాలు మొ॥ వాటినుండి మూడక్షరాల వాటిని గట్టిగా చదవడం. | ★ జ్ఞప్తి ఉంచుకోడానికి వీలయ్యే పాటలు, నీతి వాక్యాలు సేకరించి చదవడం. | ★ బాలల బొమ్మల రామాయణం, భాగవతం (లఘు పుస్తకాలు) కామిక్స్ పుస్తకాలను చదువుదురు. | ★ హాస్యం, చతురత, పొడుపు కథలను చదవడం. | ★ పాఠాన్ని ధారాళంగా, స్పష్టంగా చదవడం. |
| ★ ఇల్లు/బడి/పరిసరాలలోగల మూడక్షరాల వస్తువులను వంతు/వరుసలో గట్టిగా పలకడం. | ★ కథాగేయాలు చదవడం. | | ★ చదివిన తరువాత అర్థం చేసుకొని దృఢపరచుకోవడం. | ★ పద్యం లేదా కవితలను చదివి సారాంశాన్ని తెలుసుకోవడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ పిల్లలకే తెలిసిన ఏదేని మూడక్షరాల పదాలు గట్టిగా చెప్పించడం. | | | ★ గ్రంథాలయాలలో (పిల్లలు) బాల భారతం లాంటి పుస్తకాలను చదవడం. | ★ పాఠంలోని కొత్త కొత్త పదాలను పట్టిక చేసి చదవడం. |
| ★ Teacher ఒక విషయం చెబితే అందులోని రెండు/మూడక్షరాల పదాలు బిగ్గరగా పలుకుతారు (ఉదా: చెట్టు=కాయలు, ఆకులు కొమ్మలు, పువ్వులు/పూలు) | | | | ★ పాఠ్య భాగంలో గల భాషాభ్యాసాలు వ్యాకరణం, సంధి–సమాసాలు, మొదలగు వాటిని ఉపయోగించడం తెలుసుకోవడం. |
| | | | | ★ గద్య, పద్య భాగాల సారాంశాన్ని అనర్గళంగా చదవడం. |
| | | | | ★ చదివిన తరువాత పాఠంలోని ముఖ్య అంశాలను గుర్తించుకోవడం. |
| | | | | ★ తర్కబద్ధంగా ఆలోచిస్తూ, ఆలోచనా శక్తిని పెంపొందించుకోవడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 4**<br>**దాదాపు 1500 పదాలను చదివి గ్రహించడం.** | **సామర్థ్యం : 4**<br>**శబ్దసంపత్తు అభివృద్ధి.** | **సామర్థ్యం : 4**<br>**సుమారు 3000 పదాలను చదివి గ్రహించడం.** | **సామర్థ్యం : 4**<br>**సుమారు 4000 పదాలను చదివి గ్రహించడం.** | **సామర్థ్యం : 4**<br>**పాఠంలోని విషయాన్ని చదివి తార్కికంగా తీర్మానించడం.** |
| ★ పుస్తకం/పత్రిక /నల్లబల్లపైగల పదాలు చదివి అర్థంచేసుకోవడం. | ★ సుమారు 2000 పదాలను ఉపయోగించడం–మాట్లాడటం, చదవడం–అర్థం చేసుకోవడం. | ★ ఉదయం ప్రార్థన తరువాత దిన పత్రికలలోని పతాక శీర్షికలను చదివి గ్రహింతురు. | ★ వెనుకటి తరగతిలో నేర్చుకొన్నదాని కంటే ఇంకా కొత్త పదాలను చదువుట, నేర్చుకొనుట. | ★ గద్య, పద్య పాఠాలను చదివి అందులోని సారాంశాన్ని గ్రహించడం. |
| ★ మెరుపు అట్టలపైగల పదాలు చదివి అర్థంచేసుకోవడం. | ★ ఒకేరకమైన ప్రాస, స్వరంగల పదాలను పట్టిక చేయడం చదవడం. | ★ పాఠ్యపుస్తకం చివరనగల పదపట్టికను చదివి అర్థం చేసుకోవడం. | ★ కొత్త పదాలు లేక తెలిసిన పదాలకు సమానార్థక పదాలను గుర్తించడం. | ★ పాఠంలోని విషయాన్ని అర్థం చేసుకొని అలాగయితే? అలాకాకపోతే? ఇలాగైతే? ఇలాకాకపోతే? లాంటి ప్రశ్నలకు జవాబులివ్వడం. |
| ★ చిత్రసహిత పదాలు చదివి గ్రహించడం. | ★ పద బంధాల ద్వారా పద సంపత్తు, శబ్దసంపత్తు అభివృద్ధిచేయడం. చిన్న చిన్న సరళ పదబంధాలు తయారుచేయడం. | ★ బొమ్మల కథాపుస్తకాలు, పాఠాలు, నీతివాక్యాలు, సూచక పదాలను చదివి గ్రహించగలరు. | ★ శబ్దకోశంను (నిఘంటువు) ఉపయోగించడం. | ★ ఇది ఎందుకు, ఎలా జరిగింది, ఇలాకాకుండా ఉంటే ఏమయి ఉండేది – లాంటి ప్రశ్నలకు తర్కబద్ధంగా ఆలోచించి జవాబులివ్వడం. |
| ★ పదచిత్రాలను గ్రహించి చదవడం. | ★ అందుబాటులో ఉన్న సరళ వాక్యాలను చదవడం–అర్థం చేసుకోవడం. | | ★ పత్రికలను చదవడం. | ★ తర్కబద్ధంగా ఆలోచిస్తూ ప్రేరణ పొందే విధంగా చదవడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ విడివిడి అక్షరాలతో పదాలు సృజించి చదవగలరు. | ★ సరళ నిఘంటువులలో పదాలకు అర్థాలు గుర్తించడం, చదవడం. | | ★ సులభశైలిలో ఉన్న రచనలను చదవడం. | ★ సన్నివేశం, సంఘటనల గురించి తార్కికంగా ఆలోచించి తీర్మానించడం. |
| ★ అంత్యాక్షరి ఆట ద్వారా పదాలు గ్రహించి చదవగలరు. | ★ సరళ వాక్యాలు ఉచ్చారణ దోషం లేకుండా చదవడం. | | ★ వ్యక్తి, పరిచయాలను గురించిన పుస్తకాలను చదవడం. | ★ విమర్శనాత్మక ఆలోచనాశక్తిని పెంపొందించుకోవడం. |
| | | | | ★ ఒక ప్రశ్నకు రెండు మూడు జవాబులున్నపుడు అతి దగ్గరి జవాబును గుర్తించడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| | | **సామర్థ్యం : 5**<br>**పాఠాన్ని చదివి ముఖ్యమైన విషయాలను గుర్తించి, ఘటనలను అనుక్రమంగా చెప్పడం.** | **సామర్థ్యం : 5**<br>**పాఠ్యాంశంలోని నీతి వాక్యాలను, సంఘటనలను సులభ రీతిలో చెప్పుట.** | **సామర్థ్యం : 5**<br>**సుమారు 5000 పదాలను చదివి గ్రహించడం.** |
| | | ★ పాఠం విన్న తరువాత అందులోని ప్రముఖ విషయాలు (3/4) గుర్తించి క్రమంలో చెప్పుదురు. | ★ అపఘాతాలు, ప్రథమ చికిత్స మొదలైన వాటిని తెలుసుకోవడం. | ★ పాఠం చదివిన తరువాత అందులో ప్రయోగింపబడిన పదాలు, పర్యాయ పదాలు, నానార్థాలు, వ్యతిరేక పదాలు, వ్యాకరణ భాషాభ్యాసాలు గ్రహించి అర్థం చేసుకొనడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | | ★ దారిలో పిల్లలు చూసిన ఘటనలలోని ప్రముఖ అంశాలను అనుక్రమంలో చెప్పగలరు. | ★ సంఘటనలకు కారణాలు, పరిణామాలను తెలుసుకొనుట. | ★ సరళ వ్యాకరణాన్ని ఉపయోగించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం. |
| | | ★ కవిత/పద్యం/పాటను విని ముఖ్యాంశాలను గుర్తించి క్రమంలో చెప్పగలరు. | ★ చుట్టుప్రక్కల నిత్యజీవన సంఘటనలను గుర్తించడం. | ★ పదాల అంత్యాక్షరి ద్వారా పదసంపదను వృ ద్ధిపరుచుకోవడం. |
| | | ★ పాఠంలోని ప్రముఖ అంశాలను తారుమారుగా ఇచ్చినపుడు వాటిని అనుక్రమంగా చెప్పగలరు. | ★ నిర్దిష్ట సంఘటనలను వివరించి కార్యరూప సంబంధాన్ని గురించి అడిగిన ప్రశ్నలకు జవాబులివ్వడం. | ★ పరిచిత పదాలకు, అపరిచిత పదాలకు అర్థాలు తెలుసుకొని చదవడం. |
| | | ★ ఘటనలను ఏకవాక్యంతో చెప్పగానే అందులోని క్రమాన్ని గుర్తిస్తారు. | | ★ స్వంత వాక్యాలలో పదాలను ఉపయోగించడం. |
| | | | | ★ గ్రంథాలయంలో గల కథలు, స్వీయ చరిత్రలు చదవడం. |
| | | | | ★ స్వంత వాక్య రచనలు, కవితలు, గేయాలు రచించడం ద్వారా భాషా పటిమను వృద్ధి చేసుకోవడం. |
| | | | | ★ కొత్త కొత్త పదాలు చదివి అర్థం చేసుకొని వాటిని ఉపయోగించడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | ★చిన్న చిన్న వ్యాసాలు, గేయాలు రాసి చదవడం. |
| | | | | ★ సామెతలు, జాతీయాలు ఉపయోగిస్తూ చిన్న చిన్న రచనలు చేయడం. |
| | | | | ★ ప్రసిద్ధ కవుల కావ్యాలు లేదా కృతులను చదవడం. |
| | | | | ★ పుస్తకాలను చదివి పఠనా సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| | | **సామర్థ్యం : 6**<br>**పాఠం చదివిన తరువాత ఎవరు? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? ఏమిటి? వంటి ప్రశ్నలకు జవాబులివ్వడం.** | **సామర్థ్యం : 6**<br>**పాఠ్యాంశాన్ని చదివిన తరువాత ఎలా? ఎందుకు? అనే ప్రశ్నలకు జవాబులివ్వడం.** | |
| | | ★ పాఠం చదివిన తరువాత అందులోని ఎవరు? ఎప్పుడు? ఎందుకు? వంటి ప్రశ్నలకు జవాబులివ్వగలరు. | ★ సాహస బాలల జీవన చరిత్రలను చదవడం. | |
| | | ★ నిజ జీవిత సంఘటనలకు సంబంధించి అడిగే ప్రశ్నలకు జవాబులివ్వగలరు. | ★ వారి జీవితానికి సంబంధించిన విధంగా ఎలా? ఎందుకు? అని ప్రశ్నించాలి. | |
| | | ★ పాఠంలోని సంఘటనలకు కారణాలు చెప్పగలరు. | ★ చరిత్ర ఘటనలను చదివి ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు జవాబులివ్వడం. | |
| | | | ★ కథ, కవితలను చదివి ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు జవాబులివ్వడం. | |

| | | | | |
|---|---|---|---|---|
| | | | ★ దినపత్రికలు, వారపత్రికలు చదివి సారాంశాన్ని గ్రహించి ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు జవాబులివ్వడం. | |
| | | | ★ పరిసర సంబంధ సరళ వాక్యాలను చదివి ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలకు జవాబులివ్వడం. | |

**క్షేత్రం : లేఖనం** **విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు** **విషయం : ప్రథమ భాష తెలుగు**

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 1**<br>**అచ్చులు, హల్లులు, గుణింతాక్షరాలు కాపీ/నకలు/చూచి రాయడం.** | **సామర్థ్యం : 1**<br>**పదాలు, వాక్యాలు చూసి రాయడం.** | **సామర్థ్యం : 1**<br>**అక్షరాలు, పదాలను సరైన ఆకారం, పరిమాణం, అనుక్రమంతో మరియు సరైన అంతరంతో రాయడం.** | **సామర్థ్యం : 1**<br>**చక్కగా మరియు స్పష్టంగా రాయడం.** | **సామర్థ్యం : 1**<br>**సరియైన క్రమంలో స్పష్టంగా వాక్యాలు రాయడం.** |
| ★ రెండుగీతల రాత పుస్తకంలో అక్షరాలను ఒకే పరిమాణంలో రాయించడం. | ★ చిత్రాలను చూసి పదాలు, వాక్యాలు రాయడం. | ★ డబల్/ఫోర్‌లైన్ నోటుపుస్తకంలోని అక్షరాలు, పదాలు, వాక్యాలను కాపీ రాయగలరు. | ★ చక్కగా మరియు స్పష్టంగా రాయడం. | ★ స్పష్టంగా అర్థవంతమైన, పదాల మధ్య సరైన అంతరంతో సరళమైన వాక్యాలు రాయడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ రాసిన అక్షరాలను చూసి అలాగే తిరిగిరాయడం (కాపి) | ★ పాఠ్యాంశంలోని ఏకవచన పదాలు బహువచన పదాలు పట్టిక చేయడం. | ★ కొత్త పదాలను అనుక్రమంలో రాస్తారు. | ★ చక్కగా రాయుటకు అలవాటు చేసుకోవడం. | ★ నల్లబల్లపై రాసిన సరళవాక్యాలు నకలు చేయడం. |
| ★ హల్లులకు గుణింతం గుర్తులు చేర్చినపుడు ఏర్పడే అక్షరాలను గుర్తించి, చదివి, రాయగలరు. | ★ స్త్రీలింగ, పుల్లింగ పదాలను పట్టిక చేయడం. | ★ ఉక్తలేఖనం ఇచ్చినపుడు అక్షరాలు, పదాలు సరైన ఆకారం, పరిణామంతో రాయగలరు. | ★ తప్పులు లేకుండా సులభంగా రాయడం. | ★ సరిగ్గా లేని వాక్యాలను సరైన క్రమంలో రాయడం. |
| ★ వస్తువులను చూచి వాటి (సరళమైనవి ఉదా: కాకి, రోలు, మాను) పేర్లను చెప్పుకుంటూ రాయగలరు (చిత్ర పదాలు) | | | ★ వాక్యాలు రాసేటప్పుడు విరామ చిహ్నాలను గుర్తించడం. | ★ సూచించిన పదాలను ఉపయోగించి వాక్యాలు రాయడం. |
| ★ 4 గీతల రాత పుస్తకంలో రాసిన అక్షరాలు/సరళ 2/3 అక్షరాల పదాలను చదివి, గ్రహించి కాపి చేయగలరు. | | | ★ చూచిరాత రాయడం (copy writing) | ★ ఒక విషయం లేదా సంఘటనలోని విషయాలను క్రమంగా రాయడం. |
| | | | ★ చక్కని రాతకు గల ప్రయోజనాలను తెలుసుకొని రాయడం. | ★ సామెతలు సేకరించి రాయడం. |
| | | | ★ స్వంతంగా సెలవు చీటీలను రాయడం. | ★ జాతీయాలు ఉపయోగించి వాక్యాలు రాయడం. |
| | | | ★ చక్కగా రాసినవి మరియు రాయనటు వంటి వాటిని పోల్చి వ్యత్యాసాన్ని గమనించడం. | ★ వాక్య–వాక్యానికి మధ్యగల సంబంధాన్ని అర్థం చేసుకుంటూ రాయడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | | | ★ తెల్లకాగితం మీద సేరుగా రాయడం. | ★ స్పష్టత కలిగిన, స్పష్టత లేని వాక్యాల మధ్యగల వ్యత్యాసాన్ని గుర్తించడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 2** **ఉక్తలేఖనం ద్వారా వర్ణమాల మరియు గుణింతాక్షరాలను రాయడం.** | **సామర్థ్యం : 2** **వినిరాయండి, ద్విత్వాక్షర పదాలు, సంయుక్తాక్షర పదాలు, సరళ సామెతలు, సూక్తులు, నీతి వాక్యాలు చూసి రాయడం, విని రాయడం.** | **సామర్థ్యం : 2** **ఉక్తలేఖనంతో అపరిచిత పదాలను రాయుదురు.** | **సామర్థ్యం : 2** **రాసేటప్పుడు విరామ చిహ్నాలను గుర్తించడం.** | **సామర్థ్యం : 2** **ఉక్తలేఖనం ద్వారా సరైన విరామ చిహ్నాలు ఉపయోగించి వాక్యాలు రాయడం.** |
| ★ అక్షర పరిమాణం మారకుండ F.Card చూపి కాపీ రాయించడం. | ★ వినిరాయడం అభ్యాసం/అలవాటు కావాలి. | ★ పై తరగతుల పుస్తకాలలోని అపరిచిత పదాలను ఉక్తలేఖనం ద్వారా రాయుదురు. | ★ రకరకాల విరామ చిహ్నాలను గుర్తించి వాటిని రాసేటప్పుడు అనుసరించడం. | ★ వాడుకలో గల విరామ చిహ్నాలు గుర్తించి సరిగా ఉపయోగించడం. |
| ★ నల్లబల్లపై అక్షరాలను రాయించడం. | ★ ప్రాస పదాలు, పట్టిక చేసి రాయడం. | ★ పల్లెలలోని, పట్టణాలలోని అపరిచిత పరిసరంలోని పనిముట్లు పరికరాలను ఉక్తలేఖనం ద్వారా రాయుదురు. | ★ ఎక్కువ వాడుకలో లేని చిహ్నాలను వాడడం. | ★ అల్ప విరామం, పూర్ణ విరామం, ప్రశ్నార్థకం, ఆశ్చర్యార్థకం మొదలైన గుర్తులు ఎలా ఎక్కడ ఉంచాలో ఉపయోగించడం. |
| ★ ఉక్తలేఖనం ద్వారా స్మరణశక్తిని ధృవీకరిస్తూ అక్షరాలను రాయించడం. | ★ పదాల మధ్య ఖాళీలను అక్షరాలతో నింపడం. | ★ నిఘంటువులోని అపరిచిత పదాలను ఉక్తలేఖనం ద్వారా రాయగలరు. | ★ ఆయా సందర్భాలను బట్టి చిహ్నాలను వాడుకోవడం. | ★ సందర్భోచితంగా విరామ చిహ్నాలు ఉపయోగించడాన్ని తెలుసుకొని రాయడం. |
| ★ ఎక్కువసార్లు పలికే పదాలు/అక్షరాలను ఉక్తలేఖనంద్వారా రాయించడం. | ★ వాక్యంలోని పదాలను క్రమబద్ధంగా రాయడం. | ★ అన్యభాషా పదాలను ఉక్తలేఖనం ద్వారా రాయుదురు. | ★ చూచి రాతను రాసేటప్పుడు విరామ చిహ్నాలను గుర్తించి వాటిని ఆయా స్థానాలలోనే ఉంచడం. | ★ సంభాషణ లేద సంఘటన వీటిపై ఒక శీర్షిక నిచ్చి విరామ చిహ్నాలు ఉపయోగించి రాయడం. |

| | | | | |
|---|---|---|---|---|
| ★ వక్రాలు (ఎ,ఏ,ఒ,ఓ), వక్రతమాలు (ఐ,ఔ) పలుమార్లు ఉక్తలేఖనంలో రాయించి స్మరణ/గ్రహణశక్తిని ధృ వీకరించు కోవడం/పించడం. | ★ సరళ సామెతలు, నీతి వాక్యాలు రాయడం. | | ★ రాసేటప్పుడు విరామ చిహ్నాలను తప్పకుండా వాక్యాలలో వాడడం. | ★ స్వంతగా ఇష్టమైన కథ, సంఘటన గురించి వ్యాసం రాయడం. |
| ★ పిల్లల పేర్లలోని అచ్చులు/హల్లులను గుర్తింపచేసి రాయించడం. | ★ ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలు గుర్తించి రాయడం. | | ★ వాక్యం ముగిసినప్పుడు, వాక్యం మధ్యలో ఉంచవలసిన విరామ చిహ్నాలు, ఆశ్చర్యార్థక చిహ్నాలను తెలుసుకోగల్గడం. | ★ విరామ చిహ్నాలను ఉపయోగించి స్వంత వాక్యాలు రాయడం. |
| ★ చిత్రాలను చూపి దాని శీర్షిక చెప్పించి, దానిలోని గుణింతాక్షరాలను చెప్పించి రాయించడం. (ఉదా: కాలు=కా/పీపి=పీ/రోలు=రో) | | | ★ వాక్యంకు అనుగుణంగా విరామ చిహ్నాలను రాయడం. | ★ ఉచ్చారణ, ధ్వని ఆధారంతో విరామ చిహ్నాల ఉపయోగంతో వాక్యాలు రాయడం. |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 3**<br>**పరిచిత సరళ పదాలు మరియు వాక్యాలను రాయడం.** | **సామర్థ్యం : 3**<br>**సూచనలను అనుసరించి సరళ వాక్యాలు రాయడం.** | **సామర్థ్యం : 3**<br>**సూచనలను అనుసరించి వివరణాత్మక వాక్యాలు రాయడం.** | **సామర్థ్యం : 3**<br>**సూచించిన ప్రకారం విరామ చిహ్నలతో కూడిన పారాగ్రాఫ్‌లను విభజించడం.** | **సామర్థ్యం : 3**<br>**సాధారణ లేఖలు మరియు చిన్న వ్యాసాలు స్వతంత్రంగా రాయడం.** |
| ★ తమ ఇల్లు (పల్లె/పట్టణ)/బడి వాతావరణంలోని వస్తువుల సరళ పేర్లను రాయడం. | ★ సూచనలు విని అర్థం చేసుకొని సరళవాక్యాలు చూసి రాయడం. | ★ అధ్యాపకులు ఇచ్చిన సూచనలకు పిల్లలు వాక్యరచన చేయుదురు. | ★ సూచించిన ప్రకారంగా, స్పష్టంగా రాయడం. | ★ వివిధ రకాల లేఖలు గురించి తెలుసుకొని రాయడం. |
| ★ తన అవగాహనకు వచ్చిన/తెలిసిన చిన్న చిన్న వాక్యాలు రాయడం. | ★ స్వంతంగా కొన్ని వాక్యాలు రాయడం. | ★ సూచనలు విని, గ్రహించి సొంతంగా వాక్యరచన చేయగలరు. | ★ పేరాగ్రాఫ్‌లుగా విభజించడం, తెలుసుకోవడం. | ★ సాధారణ లేఖలు, వ్యక్తిగత లేఖలు, అధికారిక లేఖలు, వ్యాపార సంబంధ లేఖలు రాసే విధానంలో గల నియమాలను తెలుసుకొని రాయడం. |
| ★ (ఉదా: నేను రాను, తాను కాదు, అది దూడ) | ★ వివరణాత్మక వాక్యాలు రాయడం. | ★ చిత్రాలను గమనించి వాక్య రచన చేయుదురు. | ★ పేరాగ్రాఫ్‌లుగా విభజించి రాసేటప్పుడు విరామచిహ్నల అవశ్యకతను గుర్తించడం.. | ★ తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులకు సాధారణ లేఖలు రాసే విధానాన్ని గుర్తించటం. |
| ★ పరిచిత సరళ పదాలు/వాక్యాలు రాసిచ్చి రాయించడం. నల్లబల్లపై రాసిన వాక్యా లను తిరిగి/చూచి కాపి రాయించడం. | ★ సరళ పదాలు కలిపి రాయడం, విడదీసి రాయడం. | | ★ లేఖలు రాసేటప్పుడు విరామ చిహ్నలను అనుసరించి రాయడం. | ★ పరిచిత విషయాలను గురించి చిన్న చిన్న వ్యాసాలు రాయడం. |

| | | | | |
|---|---|---|---|---|
| | ★ పదాల్లోని ఖాళీలను పూరించడం. | | | ★ వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం. |
| | ★ వాక్యాలలోని ఖాళీలను పూరించడం. | | | ★ తమకిష్టమైన విషయాన్ని గురించి పెద్దలకు లేఖలు రాయడం. |
| | ★ పదాలు జతపరచి రాయడం. | | | ★ లేఖ, వ్యాసం స్పష్టంగా, సహజంగా ఉండే విధంగా రాయడం. |
| | ★ తారుమారుగా ఉన్న అక్షరాలను సరిచేసి పదాలు రాయడం. | | | ★ సంభాషణల రూపంలో చదవడానికి సులభంగా ఉండేలా లేఖలు రాయడం. |
| | ★ తారుమారుగా ఉన్న పదాలను సరిచేసి వాక్యాలు రాయడం. | | | |

| తరగతి–1 | తరగతి–2 | తరగతి–3 | తరగతి–4 | తరగతి–5 |
|---|---|---|---|---|
| **సామర్థ్యం : 4**<br>**పదాల అంత్యాక్షరం ఆధారంగా పదాల మధ్యగల సామీప్యతను తెలుసుకోవడం.** | **సామర్థ్యం : 4**<br>**ఇచ్చిన పదాలకు ముందు-చివర అక్షరాలు చేర్చి మరికొన్ని పదాలు రాయడం. వ్యాకరణాంశ పదాలను, విరామ చిహ్నాలను గుర్తించడం.** | **సామర్థ్యం : 4**<br>**ఇచ్చిన పదాల ఆధారంగా వాక్యాలు రాయడం.** | **సామర్థ్యం : 4**<br>**సులభ క్రియాపద నియమాలను అర్థం చేసుకొని వాక్యాలను రచించడం.** | **సామర్థ్యం : 4**<br>**సరళ క్రియాత్మక, భాషాంశ నియమాలను అర్థం చేసుకొని వాటిని ఉపయోగించి రాయడం.** |
| ★ చిన్న సరళ శిశుప్రాస గీతాన్ని పాడి వినిపించి నల్లబల్లపై రాసిన తరువాత అందులోని ప్రాస పదాలు గుర్తించి రాయించడం. | ★ అక్షర బంధాలు, పద బంధాలు రాయడం. | ★ పాఠంలోగల పదాలకు పిల్లలు వాక్య నిర్మాణం చేయగలరు. | ★ సులభ క్రియాపదాలను గుర్తించడం. | ★ జాతీయాలు, సామెతలు, వ్యాకరణాంశాలు వాటి నియమాలు తెలుసుకొని ఉండాలి. |
| ★పదాల మధ్య సామీప్యతను తెలిపి పర్యాయ, నానార్థ పదాలను చదివించడం, రాయించడం.<br>(ఉదా:<br>పావు=కాలు/కొలమానిక, కాలు= అవయం, 25 శాతం.<br>నలుపు= రంగు, నలపడం,<br>తెలుపు=రంగు, చెప్పడం) | ★ బిందువు, విరామం గుర్తులు ఎక్కడ ఉంచాలో తెలుసుకోవడం. | ★ మెరుపు అట్టలలోని పదాలతో వాక్యాలు రాయగలరు. | ★ నామవాచకాలను, క్రియలను గుర్తించడం.. | ★ రాతలో వాటిని ఉపయోగించడం. |
| ★ సరళ పదాల అంత్యాక్షరంతో | ★ క్రియాపదాలు గుర్తించడం. | ★ బొమ్మలకు వాక్యరచన | ★ పదాల సంబంధాన్ని గుర్తించి | ★ నామవాచకం, సర్వనామం, |

| | | | | |
|---|---|---|---|---|
| ప్రాస పదాలు రాయించి సేర్పి, రాయించడం. (ఉదా: నార–పార, చార) | | చేయగలరు. | వాక్యాలలో ప్రయోగించడం. | విశేషణం, కర్త, కర్మ, క్రియాపదాల ఉపయోగం తెలుసుకొని రాతలో వాటిని గుర్తించడం. |
| | ★ పదాలలో అంత్యాక్షరి, కార్యాచరణ చేయించటం. | ★తరగతిలోని/ఇంటిలోని/వ్యవసాయ పనిముట్లకు పిల్లలు వాక్య నిర్మాణం చేయుదురు. | ★ వాక్యాలలోని క్రియారూపాలను తెలుసుకోవడం. | ★ అర్థవంతమైన వాక్యాలు రాయడం. |
| | ★ విభక్తి ప్రత్యయాలు, సంబంధార్థక పదాలు, వాక్యాలు, పదాల మధ్య వేరే విధానం తెలిసి ఉండాలి. | | ★ చక్కని వాక్య రచనా సామర్థ్యాన్ని పొందడం. | ★ రాతల్లో సృజనశీలతను పెంపొందించుకోవడం. |
| | ★ అది, ఇది, కింద, పైన, లోపల, మధ్య మొదలైన పదాలు ఉపయోగించి రాయడం వచ్చి ఉండాలి. | | ★ విభిన్నతతో కూడిన వాక్యాలను నిర్మించడం. | ★ పర్యాయ పదాలు, నానార్థాలు, వ్యతిరేక పదాలు, లింగ వచన విభక్తులు వీటి నియమాలను తెలుసుకొని వాక్యాలు రాయడం. |
| | | | ★ వాక్యాలను రాసేటప్పుడు క్రమంగా పదాలను అనుసరించి రాయడం. | ★ భాషాంశ నియమాలను అనుసరించి చిన్న చిన్న కవితలు, కథలు, గేయాలు రాయడం. |

**ಪ್ರಥಮ ಭಾಷೆ ಕನ್ನಡ– ಉದ್ದೇಶಗಳು (6, 7 ಮತ್ತು 8 ನೇ ತರಗತಿ)**

ಉದ್ದೇಶಗಳು

1.

# విస్తృత అభ్యాస ప్రమాణాలు

## విషయం : ప్రథమ భాష తెలుగు

**తరగతి : 6, 7 మరియు 8వ తరగతి**

**క్షేత్రాలు:**

1. శ్రవణం
2. భాషణం
3. పఠనం
4. లేఖనం

క్షేత్రం : శ్రవణం    విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు    విషయం : ప్రథమ భాష తెలుగు

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 1**<br>**సంవాదాలు, చర్చలు, నాటకాలను విని అభినయానికి తగ్గట్టు అర్థం చేసుకోవడం.**<br>★ సంవాదాలు, చర్చలు, నాటకాలను వినడంతోపాటు అర్థం చేసుకోవడం.<br>★ సంవాద విషయాలను విని, అర్థం చేసుకోవడం.<br>★ సంవాద నిరూపణాశైలి గుర్తించడం. చర్చలలోని విషయాలను విని, అర్థం చేసుకోవడం. ఉచ్చారణ మరియు నిరూపణాశైలి విని అర్థం గ్రహించడం.<br>★ నాటకాలలోని ముఖ్యాంశాలను గుర్తించి, వినడంతోపాటు సారాంశాన్ని గ్రహించడం.<br>★ నాటకంలోని పాత్రలను పేర్కొనడం. ప్రాణులు, పక్షుల పేర్లు చెప్పడం.<br>★ నాటకంలోని దృశ్యాల సంఖ్యలను విని, చెప్పడం.<br>★ నాటకాలలోని పాత్రల పేర్లు వినడం.<br>★ ప్రధాన పాత్ర గురించి వినడం.<br>★ నాటకాలలోని పాత్రలను గురించి చర్చించడం.<br>★ పురాణ పాత్రల పట్ల అవగాహన కలిగి అభినయించే గుణం అభివృద్ధి చేసుకోవడం.<br>★ వీర, రౌద్ర, భయానక, భీభత్సం వంటి రసగుణాలను వినడం ద్వారా పరిచయం | **సామర్థ్యం : 1**<br>**కవితలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, ప్రహసనాలు, విచారగోష్ఠులను విని, అర్థం చేసుకోవడం.**<br>★ కవితలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, ప్రహసనాలు, విచారగోష్ఠులను విని, అర్థం చేసుకోవడం.<br>★ కవితలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, ప్రహసనాలను విని గుర్తించడం. వాటిలోని సారాంశాన్ని స్వీకరించడం.<br>★ కవితలు, కథలు, నాటకాలు, విచారగోష్ఠులు, వ్యాసాలను విని, వాటిలోని ముఖ్యాంశాలను గుర్తించడం.<br>★ కథలు, నాటకాలలోని పాత్రలను విని, అర్థం చేసుకొని, అందులోని గుణలక్షణాలను గ్రహించడం.<br>★ వ్యాస విధానాన్ని (విశ్లేషణాత్మక, లలిత) గుర్తించడం.<br>★ నాటకాలు, ప్రహసనాల దృశ్యాల సంఖ్యలను విని తిరిగి చెప్పడం.<br>★ దృశ్యంలో వచ్చు పాత్రలు, వాటి | **సామర్థ్యం : 1**<br>**కవితలు, ప్రబంధాలు, నాటకాలు ప్రాచీన నవీన రచనలు, జానపద, పౌరాణిక కథలు, వైజ్ఞానిక కథలు, ఆత్మకథలు, రాజుల చరిత్రలు మొదలైన వాటిని విని అర్థం చేసుకోవటం.**<br>★ కవితలు, నాటకాలు, ప్రబంధాలు మొదలైన సాహిత్య విషయాలను విని అర్థం చేసుకోవటం.<br>★ గద్య–పద్యాలను మాదిరి వచనాలను విని అర్థం చేసుకోవటం.<br>★ కథల, నాటకాల, ప్రబంధాల పూర్తి ఆశయాన్ని పాత్రల ఔచిత్యాన్ని అర్థం చేసుకోవటం.<br>★ ప్రాచీన, ఆధునిక, భావ కవిత్వాల వ్యత్యాసాన్ని గుర్తించటం. కీర్తనల, జానపద గేయాల వైవిధ్యాన్ని గుర్తించటం. రాగం, తాళం, లయలను గమనించటం.<br>★ వివిధ సాహిత్య ప్రక్రియల ఆశయాన్ని, సారాంశాన్ని తెలుసుకోవటం.<br>★ ఆత్మకథలు, జీవిత చరిత్రలందున్న విషయాలను అర్థం చేసుకోవటం. ప్రసిద్ధ |

| | | |
|---|---|---|
| చేసుకోవడం.<br>★ సమకాలీన సమాజ ప్రతిబింబాన్ని ప్రతిపాదించే నాటకాలు, వాటిలోని పాత్రల ప్రాముఖ్యతను గ్రహించడం.<br>★ నాటకాలను చారిత్రాత్మక/పౌరాణిక/సామాజికాలుగా గుర్తించడం.<br>★ సంభాషణలను విని అర్థం చేసుకోవడం.<br>★ సంభాషణలలో వచ్చు ధ్వని వ్యత్యాసాలను విని, గుర్తించడం.<br>★ నాటకంలోని విషయం పాత్రల వైవిధ్యాన్ని కల్పించుకోవడం. | వేషభూషణాలను గుర్తించడం.<br>★ కవితలు, కథలు, నాటకాలు, వ్యాసాలు, ప్రహసనాలు, విచారగోష్ఠుల మధ్యగల సారూప్య భేదాలను గ్రహించడం.<br>★ ప్రముఖ కవులు, రచయితలు, వ్యాసకర్తలు, నాటకకర్తలు, ప్రహసనకర్తల పరిచయం తెలుసుకోవడం. వారి రచనలను క్లుప్తంగా పరిచయం చేసుకోవడం.<br>★ నాటకాల (చారిత్రాత్మక/పౌరాణిక/సామాజిక) వివిధ వ్యత్యాసాలు గుర్తించడం.<br>★ సంభాషణలను విని, అర్థం చేసుకోవడం.<br>★ సంభాషణలలో వినబడే ధ్వని వ్యత్యాసాన్ని విని గుర్తించడం, అభినయించడం.<br>★ నాటకంలోని విషయాలు, పాత్రల వైవిధ్యాన్ని కల్పించుకొని గుర్తించడం.<br>★ కవితలు, కథలు, నాటకాలు, ప్రహసనాలు మొదలగు సాహిత్య విధానాలలో కనబడే విశిష్ట పదాలు/పదజాలం, పాత్రల గురించి వినడం. | పదాలను నీతి వాక్యాలను వినటం.<br>★ పౌరాణిక నాటకాలు, జానపద నాటకాలు, సాంఘిక నాటకాల వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవటం.<br>★ నాటకాలలో పాత్రల సంభాషణ, ధ్వని వ్యత్యాసాలను అర్థం చేసుకోవటం, విశ్లేషించటం, అనుకరించటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 2**<br>**అపరిచిత సన్నివేశాలు, సంఘటనలు జరిగిన సందర్భాలలోని సంభాషణలు/చర్చలను విని, అర్థం చేసుకోవడం.**<br><br>★ అపరిచిత సన్నివేశాలు, సంఘటనలు జరిగిన సందర్భాలలోని సంభాషణలు/చర్చలను విని, అర్థం చేసుకొని ప్రతిస్పందించడం.<br>★ అపరిచిత సన్నివేశాలను గ్రహించడం, గమనించడం.<br>★ అపరిచిత సన్నివేశాలు మరియు సంఘటనలను విని, అర్థం చేసుకోవడం.<br>★ అపరిచిత సన్నివేశాల సంఘటనలు జరిగిన సందర్భాలకు కారణం తెలుసుకోవడం.<br>★ సంభాషణలు, చర్చలు విని అర్థం చేసుకోవడం. వాటిని గురించి ఆలోచించడం. | **సామర్థ్యం : 2**<br>**అపరిచిత సన్నివేశాల సంఘటనలను విని, అర్థం చేసుకొని, అభినయం చేయడం.**<br><br>★ అపరిచిత సన్నివేశాలు, సంఘటనలు జరిగిన సందర్భాలను విని అర్థం చేసుకొని, ప్రతిస్పందించడం.<br>★ అపరిచిత సన్నివేశాల సంఘటనలను విని, చర్చించి, అర్థం చేసుకోవడం.<br>★ అపరిచిత సన్నివేశాల సంఘటనలను విని, అర్థం చేసుకోవడం.<br>★ అపరిచిత సన్నివేశాల సంఘటనలు జరిగిన సందర్భాలకు కారణాలు తెలుసుకొని, అర్థం చేసుకోవడం. | **సామర్థ్యం : 2**<br>**అపరిచిత సన్నివేశాలలోని సంఘటనలను గురించి విని అర్థం చేసుకోవటం.**<br><br>★ అపరిచిత సన్నివేశాలను గ్రహించటం. ఆకాశవాణి, దూరదర్శనంలో ప్రసారమయ్యే నాటక, హరికథ, జానపద గీతాలు విని వాటిని అర్థం చేసుకోవటం.<br>★ అపరిచిత సంఘటనల కారణాలను తెలుసుకోవటం. సంభాషణ చర్చలను వినటం.<br>★ విని అర్థం చేసుకొన్న సంఘటనల గురించి ఆత్మావలోకనం చేసుకోవటం.<br>★ అపరిచిత సన్నివేశ సంఘటనల విని వాటికి సంబంధాన్ని కల్పించటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 3**<br>**గుంపు కార్యాచరణాల నిర్దేశనాలను విని, కార్యరూపానికి తేవడం.**<br>★ గుంపు కార్యాచరణాల నిర్దేశనాలను విని, కార్యరూపానికి తేవడం.<br>★ గుంపు కార్యాచరణాల నిర్దేశనాలను వినడంతోపాటు అర్థం చేసుకోవడం.<br>★ నిర్దేశనాలను విని, అర్థం చేసుకొని చర్చించడం.<br>★ చర్చించిన నిర్దేశనాలను కార్యరూపానికి తేవడం. | **సామర్థ్యం : 3**<br>**గుంపు కార్యాచరణాల నిర్దేశనాలను విని, అర్థం చేసుకొని, ఆంతరికంగా ప్రతిక్రియించడం.**<br>★ గుంపు కార్యాచరణాల నిర్దేశనాలను విని, అర్థం చేసుకొని ఆంతరికంగా ప్రతిక్రియించడం.<br>★ నిర్దేశనాలను విని, అర్థం చేసుకొని, చర్చించి, ప్రణాళిక రూపొందించడం.<br>★ నిర్దేశించిన ప్రణాళికలను కార్యరూపంలోనికి తేవడానికి ఆలోచించడం.<br>★ ఆలోచించిన ప్రణాళికా నిర్దేశనాలను అర్థం చేసుకొని, ఆంతరికంగా ప్రతిస్పందించడం. | **సామర్థ్యం : 3**<br>**గుంపు కార్య కలాపాలలోని తీర్మానాలను విని అర్థం చేసుకోవటం.**<br>★ గుంపు కార్యకలాపాల తీర్మానాలను, కార్యకలాపాల పంపకాలను అర్థం చేసుకోవటం. నిర్దేశించిన కార్యక్రమ పూర్వసిద్ధతను గూర్చి ఆలోచించటం. గుంపుగా చేరి చర్చించటం, అర్థం చేసుకోవటం.<br>★ విని, చర్చించి, అర్థం చేసుకొన్న తీర్మానాన్ని క్రియారూపంలోకి తీసుకరావటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 4**<br>**విషయాలు విన్న తరువాత ఎందుకు? ఎలా? అలాగయితే? అలాకానిచో? ప్రశ్నలకు జవాబివ్వడం.**<br><br>★ విషయాలను విన్న తరువాత ఎందుకు? ఎలా? అలాగయితే? అలాకానిచో ప్రశ్నలకు జవాబివ్వడం.<br>★ గద్యాలు, పద్యాలు, నాటకాలు, సంవాదాలు, చర్చలు, అపరిచిత సన్నివేశాలు, సంఘటనలు మొదలగునవి విన్న తరువాత ఎందుకు? ఎలా? అని ప్రశ్నించడం.<br>★ ప్రశ్నలకులోనైన విషయాలను అలాగయితే? అలాకానిచో? అని ఆలోచించడం. ఆలోచించిన ప్రశ్నలకు జవాబివ్వడం. | **సామర్థ్యం : 4**<br>**విషయాలను విన్న తరువాత ఎందుకు? ఎలా? అలాగయితే? అలాకానిచో? ప్రశ్నలకు కారణ సహితంగా విశ్లేషించడం.**<br>★ విషయాలను విన్న తరువాత ఎందుకు? ఎలా? అలాగయితే? అలాకానిచో? ప్రశ్నలకు కారణసహితంగా విశ్లేషించడం.<br>★ విన్న ప్రతి విషయాన్ని ఎందుకు? ఎలా? అని ప్రశ్నించడం.<br>★ ప్రశ్నించిన విషయాలు విని, కారణం కనుక్కోవడం.<br>★ విన్న విషయాలకు కారణం అలాగయితే? అలాకానిచో? అని విశ్లేషించడం.<br>★ విశ్లేషించిన విషయాలలో అడిగిన ప్రశ్నలకు జవాబివ్వడం. | **సామర్థ్యం : 4**<br>**విద్యార్థి విషయాన్ని విన్న తర్వాత ఎందుకు? ఎలా? అట్లయితే? అట్లుకాకపోతే? అను ప్రశ్నలు వేసుకొని అర్థం చేసుకొని కారణ సహితంగా విశ్లేషించడం.**<br>★ విద్యార్థి తాను విన్న ప్రతి విషయాన్ని ఎందుకు? ఎట్లు? అని ప్రశ్నించుకొని అర్థం చేసుకోవటం.<br>★ విని అర్థం చేసుకొన్న ప్రశ్నకు కారణం ఆలోచించటం.<br>★ తాను విన్న విషయాన్ని అర్థం చేసుకొని దాని వెనుకనున్న కారణాన్ని తెలుసుకోవటం.<br>★ అర్థం చేసుకొన్న కారణాన్ని విశ్లేషించుకోవటం.<br>★ ఒక విషయాన్ని విన్న తర్వాత అది అలాగే ఎందుకు ఉండాలి? ఇలా ఉండకూడదా? అని ఆలోచించుకోవటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 1**<br>**ఇవ్వబడిన విషయాలను గురించి అనర్గళంగా చర్చించడం.** | **సామర్థ్యం : 1**<br>**విషయానుసార సహజ చర్చలు, సంవాదాలు, వివరణలతో మాట్లాడటం.** | **సామర్థ్యం : 1**<br>**విషయానుక్రమంగా సహజ చర్చ, సంవాదన, సంభాషణలను వివరణాత్మకంగా మాట్లాడటం.** |
| ★ చర్చలు, సంవాదాలలో అనర్గళంగా మాట్లాడటం. | ★ చర్చలు, సంవాదాలలో పాల్గొను ఆసక్తిని పెంచడం. | ★ విద్యార్థి తాను ఎన్నుకొన్న విషయాన్ని చర్చలందుగాని, ఉపన్యాసాలయందు గాని, వివరణాత్మకంగా స్పష్టంగా మాట్లాడటం. |
| ★ దైనందిన జీవన చర్చలో పాల్గొని తన అభిప్రాయాన్ని తెలియపరుచు సామర్థ్యం పెంచడం. | ★ చర్చలు, సంవాదాలు సామాన్య లక్షణాలను గుర్తించడం. | ★ తాను విన్న కథలను గురించి ఆలోచించి వాటి భావాలను ఉద్దేశాలను చక్కగా చెప్పటం. |
| ★ విషయానుసారం, సందర్భానుసారంగా మాట్లాడే కౌశలం పెంచడం. | ★ చర్చలు, సంవాదాల విషయాలకు సంబంధించి మాట్లాడటం. | ★ నాటకాలను చూసి కథలను విన్న పిదప అందులోని పాత్రల గొప్పదనాన్ని వివరించి చెప్పటం. |
| ★ నాటకాలలో మాట్లాడేటప్పుడు తడబడకుండా అనర్గళంగా మాట్లాడటం. | ★ చర్చలు–సంవాదాల ఆవశ్యకతను తెలుసుకోవడం. | ★ ఏకపాత్ర, ద్విపాత్రాభినయాలను, ప్రసంగాలను విని తాను కూడ అభినయించటం. |
| ★ పరిచిత వస్తువులు, ప్రాణుల గురించి అనర్గళంగా మాట్లాడటం. | ★ విషయానికి సంబంధంతో వివరణ తెల్పడం. | ★ అవాంఛనీయమైన సంభాషణలు, ఉపన్యాసాలను విని ప్రతిస్పందించటం. |
| ★ వీక్షించిన, చదివిన విషయాల గురించి స్పష్టంగా, | ★ చర్చలు, సంవాదాలలో స్పష్టంగా అనర్గళంగా | ★ అపరిచిత విషయాలను విని మాట్లాడటం. పక్షుల, |

| | | |
|---|---|---|
| వివరణాత్మకంగా మాట్లాడటం. | మాట్లాడటం. | జంతువుల ధ్వనులను విని అనుకరించటం, అభినయించటం. |
| | ★ టెలివిజన్, దిన, వార, పక్ష, మాస పత్రికలలో వచ్చు విషయాలను గురించి స్పష్టంగా వివరణాత్మకంగా మాట్లాడటం. | ★ నిర్ధరించిన విషయాన్ని గురించి స్పష్టంగా ధారాళంగా ప్రసంగించటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
| --- | --- | --- |
| **సామర్థ్యం : 2**<br>**సన్నివేశాలు, సంఘటనలు గురించి ఖచ్చితంగా మాట్లాడటం.** | **సామర్థ్యం : 2**<br>**సన్నివేశాలు, సంఘటనలను గురించి అనర్గళంగా, స్పష్టంగా మాట్లాడటం.** | **సామర్థ్యం : 2**<br>**తాను చూచిన విన్న సంఘటలను, సన్నివేశాలను గురించి స్పష్టంగా, ధారాళంగా మాట్లాడటం.** |
| ★ సన్నివేశాలను, సంఘటనలను అర్థం చేసుకొని, వాటి గురించి ఖచ్చితంగా మాట్లాడటం. | ★ సన్నివేశాలు, సంఘటనలను గురించి స్పష్టంగా తెలుసుకోవడం. | ★ కొన్ని సంఘటనల గురించి వివరంగా మాట్లాడటం. |
| ★ సన్నివేశాలు, సంఘటనలు గురించి విషయాన్ని సంగ్రహించి మాట్లాడటం. | ★ సన్నివేశాలు సంఘటనలలోని సత్యా- అసత్యాలు తెలుసుకొని మాట్లాడటం. | ★ ఒక సంఘటన గురించి కళ్ళకు కట్టినట్లు మాట్లాడటం. |
| ★ సన్నివేశాలు, సంఘటనలు యొక్క సత్యా-అసత్యాలను తెలుసుకొని మాట్లాడటం. | ★ సంఘటనల గురించి ఆలోచించి ఖచ్చితంగా మాట్లాడటం. | ★ ఆసక్తికరమైన కుతూహలమైన సంఘటనల గురించి చెప్పటం. |
| ★ ఖచ్చితంగా మాట్లాడే గుణాన్ని పెంచుకోవడం. | ★ సంఘటనల విషయాలలో స్పష్టమైన విషయాన్ని సంగ్రహించి మాట్లాడటం. | ★ స్వచ్ఛమైన ఉచ్చారణ దోషరహిత పదజాలంతో అనర్గళంగా మాట్లాడటం. |
| ★ చూసిన సన్నివేశాల గురించి అభినయించే గుణం పెంచుకోవడం. | ★ సన్నివేశానికి, సంఘటనకు సంబంధం కల్పించి మాట్లాడటం. | ★ సంఘటనల గురించి ఓర్పుతో శాంతియుతంగా ప్రసంగించటం. |

| | | |
|---|---|---|
| ★ సన్నివేశాలు, సంఘటనలు చూసినప్పుడు ప్రతిక్రియించి సందర్భానుసారంగా మాట్లాడటం. | ★ మాటలలో అనర్గళం, స్పష్టత పెంచుకోవడం. | ★ తనముందు జరిగిన సంఘటనల గురించి పూర్తిగా తెలుసుకొని ఇతరులకు అర్థమయ్యేలా చెప్పటం. |
| ★ సన్నివేశాలు, సంఘటనలలోని దుష్పరిణామాల ప్రభావం ఇతరులపై పడకుండా మాట్లాడటం. | ★ సన్నివేశాలు, సంఘటనలలోని దుష్పరిణామాల ప్రభావం ఇతరులపై పడకుండా మాట్లాడటం. | ★ ఒక సంఘటన చూసినప్పుడు తనలో కలిగిన ఆలోచనను వివరించి చెప్పటం. |
| | ★ సాధ్యమైనంతవరకు సన్నివేశాలలో మంచి విషయాలు మాత్రమే మాట్లాడం. | ★ తాను మాట్లాడే ప్రతి విషయం ఎదుటివారికి అర్థమయ్యే విధంగా ప్రసంగించటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 3**<br>**కొత్త విషయాలను గమనించి విని మాటలలో స్పష్టంగా ప్రకటించడం.** | **సామర్థ్యం : 3**<br>**సమావేశ కార్యక్రమాలు నిరూపించడం.** | **సామర్థ్యం : 3**<br>**సమావేశంలో కార్యక్రమాలను చక్కగా నిరూపించటం.** |
| ★ కొత్త కొత్త విషయాలను తెలుసుకొని మాటలో వ్యక్తపరచడం. | ★ సమావేశంయొక్క ఉద్దేశ్యాన్ని తెలుసుకోవడంవ | ★ సమావేశాన్ని ఉద్దేశపూర్వకంగా అభాసుపాలు కాకుండా నిర్వర్తించటం. |
| ★ కొత్త విషయాలు తెలుసుకొని, వాటిని స్పష్టంగా మాట్లాడటానికి ప్రోత్సహించడం. | ★ సమావేశాలకు సంసిద్ధతతో పాల్గొనడం. | ★ నిర్ధరించుకొన్న పద్ధతి ప్రకారం సమావేశాన్ని జరిపించి జయప్రదం చేయటం. |
| ★ కొత్త విషయాలను సంగ్రహించి వాటిపై ఆసక్తి పెంచడం. | ★ సమావేశ కార్యక్రమాలలో జవాబ్దారీగా నడచుకోవడం. | ★ సమావేశ కార్యక్రమాల గురించి సామాన్య విషయాలను తెలుసుకోవటం. |
| ★ మాట్లాడదలిచిన విషయం సంక్షిప్తంగా, అర్థమయ్యేలా మాట్లాడటం. | ★ సమావేశ కార్యక్రమాల గురించి సామాన్య వివరాలను తెలుసుకోవడం. | ★ పాఠశాలలో నిర్ధారించిన సమావేశ కార్యక్రమాలను అంచెలంచలుగా జరిపించటం. |
| ★ మాట్లాడేటప్పుడు చమత్కారధోరణి అవలంభించడం. | ★ సమావేశ నిర్వహణా విధానాన్ని తెలుసుకోవడం. | ★ సభా, సమావేశాల్లో ప్రసంగించే సందర్భాలలో ప్రేక్షకుల గమనం తనవైపే ఉండునట్లు చేయుటకు సరళమైన భాషను ఉపయోగించి చమత్కారయుతంగా మాట్లాడటం. |
| ★ సాధ్యమైనంతవరకు పరిచిత పదాలను మాత్రమే ఉపయోగించి మాట్లాడటం. | ★ సమావేశ నిర్వహణా కౌశలం పెంచడం. | |

| | | |
|---|---|---|
| ★ మాట్లాడేటప్పుడు మధ్య మధ్యలో సందర్భానుసారంగా సామెతలు, జాతీయాలు ఉపయోగించి మాట్లాడటం. | ★ సమావేశాలలో పాల్గొన్నప్పుడు స్పష్టంగా మాట్లాడటం. | |
| | . ★ సమావేశాలలో మాట్లాడేటప్పుడు ఇతరులకు విసుగు కలకుండా విషయం సంక్షిప్తంగా మాట్లాడటం. | |
| | ★ మాట్లాడేటప్పుడు సందర్భానుసారంగా సామెతలు, జాతీయాలు ఉపయోగించి వివరణాత్మకంగా మాట్లాడటం. | |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 4**<br>**ఇతరులతో మాట్లాడేటప్పుడు గౌరవప్రదమైన పదాలను ఉపయోగించడం.** | **సామర్థ్యం : 4**<br>**సామెతలు, జాతీయాలు, లోకోక్తులను ఉపయోగించి మాట్లాడటం.** | **సామర్థ్యం : 4**<br>**సామెతలను, జాతీయాలను చమత్కార వాక్యాలను సంభాషణలో పొందుపరచి హావ భావాలతో ధైర్యంగా ప్రసంగించటం.** |
| ★ గౌరవ సూచక పదాలను ఉపయోగించి, మాట్లాడే కౌశలం పెంచడం. | ★ సామెతలు, జాతీయాలు, లోకోక్తులను గురించి తెలుసుకొని మాట్లాడటం. | ★ సామెతలు, చమత్కార వాక్యాలను గమనించకోవటం. |
| ★ మానవ విలువలను పెంచే విధంగా మాట్లాడటం. | ★ సామెతలు, జాతీయాలు, లోకోక్తుల లక్షణాలను తెలుసుకొని మాట్లాడటం. | ★ సామెతల, పొడుపు కథల, జాతీయాల యొక్క లక్షణాలను తెలుసుకోవటం, వాటిని సందర్భోచితంగా ఉపయోగించి మాట్లాడటం. |
| ★ పెద్దలు, పిల్లలతో మాట్లాడేటప్పుడు సందర్భానుసారంగా, గౌరవ సూచక పదాలను ఉపయోగించి మాట్లాడటం. | ★ సామెతలు, జాతీయాలు, లోకోక్తుల సారాంశాన్ని తెలుసుకొని మాట్లాడటం. | ★ పల్లెటూళ్ళలో నివసించే ప్రజలు పాడుకునే పాటలను, వాడే సామెతలను, నుడికారాలను ప్రసంగాలలో చేర్చుకొని మాట్లాడటం. |
| ★ సహజంగా మాట్లాడటం. | ★ సామెతలు, జాతీయాలు, లోకోక్తుల నిగూఢార్థాన్ని తెలుసుకొని మాట్లాడటం. | ★ పద్య గద్యాలలో చెప్పబడిన సామెతలను, ప్రాసలను జాతీయాలను సందర్భానుసారంగా ఉపయోగించటం. |
| ★ దైనందిన జీవితం గౌరవప్రదంగా మాట్లాడే కౌశల్యం పెంచడం. | ★ వీటిని జీవతంలో సందర్భానుసారంగా ఉపయోగించి మాట్లాడటం. | ★ ప్రజా జీవనంలో ప్రసిద్ధి చెందిన సామెతలను చిన్న చిన్న పద్యాలను, పాటలను సంగ్రహించుకొని వాటిని సొంత వాక్యాలలో ఉపయోగించి మాట్లాడటం. |
| ★ మాట్లాడేటప్పుడు వ్యాకరణ దోషాలు లేకుండా | ★ మాట్లాడేటప్పుడు వ్యాకరణ దోషాలు లేకుండా | |

| | | |
|---|---|---|
| మాట్లాడటం. | మాట్లాడటం. | |
| | ★ మాట్లాడేటప్పుడు సంక్షిప్త వివరణలతో కూడిన విషయాలు మాట్లాడటం. | . |

## క్షేత్రం : పఠనం విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు విషయం : ప్రథమ భాష తెలుగు

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 1**<br>**అక్షరాల ధ్వని వ్యత్యాసాన్ని అర్థం చేసుకొని చదవడం.**<br>★ అక్షరాలు గుర్తించడం.<br>★ ప్రతి అక్షర విన్యాసాన్ని గమనిస్తూ చదవడం.<br>★ సజాతి, విజాతి, సంయుక్తాక్షరాలను గమనించి చదవడం.<br>★ ప్రతి అక్షర విశేష ధ్వనిని గమనించి చదవడం.<br>★ వర్ణమాలలోని ప్రతి అక్షరం యొక్క విశిష్ట ధ్వనిని అర్థవంతంగా చదవడం.<br>★ అక్షరాల మధ్య ధ్వని వ్యత్యాసాలను గుర్తించి చదవడం.<br>★ ఆధునిక తెలుగు పద్యాలను పరిణామక్రమంగా చదవడం.<br>★ చిరపరిచిత కవుల కవిత్వాలను అర్థవంతంగా | **సామర్థ్యం : 1**<br>**వివిధ పదాల ఉచ్చారణలోగల ధ్వని సామ్యత మరియు ధ్వని వ్యత్యాసం అర్థం చేసుకొని చదవడం.**<br>★ ప్రతి పదం అర్థాన్ని గమనిస్తూ చదవడం.<br>★ గుణింతాక్షరాల పదాలను చదవడం.<br>★ సజాతి, విజాతి, సంయుక్తాక్షరాలను గమనించి చదవడం.<br>★ హల్లులు, అచ్చులు, అ–హ, న–ణ, ల–ళ, స–శ–ష లను గమనించి చదవడం.<br>★ ప్రతి పదంయొక్క విశేష ధ్వనిని గమనించి చదవడం.<br>★ ప్రతి పదంలోని విశిష్ట ధ్వనిని అర్థవంతంగా చదవడం. | **సామర్థ్యం : 1**<br>**వివిధ వాక్యాలలోని పదముల, అక్షరాల ధ్వని సామ్యత, ధ్వని విభేదాలను తెలుసుకొని వాక్యాలు చదవటం.**<br>**తప్పులు లేకుండా స్పష్టంగా చదవటం.**<br>★ సామాన్య వాక్యాలు, ప్రయోగాత్మక వాక్యాలు, మిశ్రమ వాక్యాల వ్యత్యాసాలను గమనిస్తూ చదవటం.<br>★ గద్య–పద్యాల్లోని, వాక్యాల్లోని సామ్యత వ్యత్యాసాలను గమనిస్తూ చదవటం.<br>★ తాను ఎన్నుకున్న కథను భావానుగుణంగా రాగయుక్తంగా స్పష్టమైన ఉచ్చారణతో చదవటం.<br>★ కథలోని వస్తువును గుర్తించి చదవటం. |

| | | |
|---|---|---|
| చదవడం.<br>★ గణకయంత్ర పుట్టు-పూర్వోత్తరాలు చదవడం.<br>★ కవిత్వాలను అర్థవంతంగా చదవడం.<br>★ ధ్వని వ్యత్యాస పదాలను పట్టిక చేసి చదవడం.<br>★ విశిష్ట పదాలను ఎన్నుకొని చదవడం.<br>★ పూరక సాహిత్యం చదవడం.<br>★ నిత్యం ఉపయోగంలో గల పదాల ధ్వని వ్యత్యాసాన్ని గుర్తించి చదవడం.<br>★ వివిధ రకాల సాహిత్యం చదవడం.<br>★ నాటకాలు, సంవాదాలు, చర్చలు, వ్యాసాలు, కథలు, లేఖనలు చదవడం.<br>★ ప్రతి అక్షర ధ్వనిని స్పష్టంగా చదవడం.<br>★ పిల్లల సాహిత్యం చదవడం.<br>★ ధ్వని వ్యత్యాసంతో అర్థం మార్పు చెందు పదాలను పట్టీ చేసి చదవడం.<br>★ గట్టిగా చదవడం.<br>★ మౌనంగా చదవడం. | ★ పదాల మధ్య ధ్వని వ్యత్యాసాన్ని గుర్తించి చదవడం.<br>★ ఆధునిక తెలుగు పద్యాలు, గ్రామీణ భాష, వాడుక భాష, గ్రామీణ సంభాషణలను ధ్వని వ్యత్యాసంతో చదవడం.<br>★ చిరపరిచిత కవుల లేఖన కవిత్వాలను అర్థవంతంగా చదవడం.<br>★ కవిత్వాలలో కవులు ఉపయోగించిన విశిష్ట పదాల సందర్భాలను గమనిస్తూ చదవడం.<br>★ కవిత్వాల కాలమానం, దానికి పూరకమైన పోషకాంశాలను గుర్తించి చదవడం.<br>★ నిత్యం ఉపయోగించు పదాలను కవి ఎంత మధురంగా వర్ణించాడోనని మెచ్చుకొంటూ చదవడం.<br>★ వివిధ రకాల కవిత్వాలను చదవడం.<br>★ ద్విపద, అష్టపదులను, వచనాలను, కీర్తనలు, తత్వాలను చదవడం.<br>★ ప్రతి పదంలోని ఖచ్చితమైన అర్థాన్ని మరియు సందర్భానుసారంగా తెలుసుకొని చదవడం.<br>★ గద్య-పద్యాలను గట్టిగా చదవడం.<br>★ గద్య-పద్యాలను మౌనంగా చదవడం.<br>★ జాతులు, ఉపజాతులు తెలుసుకోవడం.<br>★ గణకయంత్రం విడిభాగాలు, వాటి పనితీరును గురించి చదవడం. | ★ కథలో రచనాశైలి కథను ఎలా పెంచుకొని పోయిందో గమనించి చదవటం.<br>★ కథయందలి నాయిక, నాయకుల పాత్రల ఔచిత్యాన్ని గమనిస్తూ చదవటం.<br>★ ప్రసిద్ధ సామాన్య కవుల, కవయిత్రుల రచనలను సేకరించి చదవటం.<br>★ కథను చదివేటప్పుడు కథావస్తువును కవి భావనలను గమనించి చదవటం.<br>★ కావ్యకాలాన్ని, కథా వస్తువును, దాని విస్తరణ గొప్పతనాన్ని అర్థం చేసుకొని చదవటం.<br>★ కవితలను లయబద్ధంగా రాగయుక్తంగా చదవటం.<br>★ విజ్ఞాన సంబంధమైన రచనలను ఆసక్తితో చదవటం.<br>★ సామాజిక చైతన్యం కలిగిన రచనలను చదవటం.<br>★ ఆధునిక రచనలయందు కవి-రచయిత ఏ విధంగా దేశభక్తిని, మానవీయతను బోధించాడో గమనించి చదవటం.<br>★ దేశాభిమానం, భాషాభిమానాలను పెంచుకొని చదవటం.<br>★ దేశ సంస్కృతి భౌగోళికాంశాలపై గల పూజ్య భావాన్ని గమనించి చదవటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
| సామర్థ్యం : 3 | సామర్థ్యం : 3 | సామర్థ్యం : 3 |
| **ముద్రితపాఠ్యేతర విషయాలను [illegible]** <br> ★ [illegible] <br> ★ [illegible] జాతీయాల [illegible] <br> ★ [illegible] సాహిత్యం <br> ★ [illegible] స్పష్టంగా తప్పులు లేకుండా <br> ★ [illegible] లయబద్ధంగా చదవడం. <br> ★ [illegible] గ్రహించి చదవడం. <br> ★ [illegible] కొని చదవడం. <br> ★ [illegible] <br> ★ [illegible] భావ, రాగయుక్తంగా <br> ★ [illegible] చదవడం. <br> ★ [illegible] సామెతలు, జాతీయాలను చదవడం. <br> ★ గద్యంలోగల సామెతలు, జాతీయాలను ఎన్నుకొని చదవడం. <br> ★ జానపద కథలను చదవడం. <br> ★ పదకేళి ద్వారా కౌశలం పెంచుకోవడం. | **ముద్రితపాఠ్యేతర విషయాలు [illegible] చదివి, అడిగిన [illegible]** <br> ★ [illegible] విషయాలను చదవడానికి <br> ★ [illegible] చదివి ఆలోచనా శక్తి <br> ★ [illegible] పక్ష, మాస పత్రికలు, విశేష <br> ★ [illegible] <br> ★ [illegible] వ్యాప్తి, కార్య, కారణ, <br> ★ [illegible] వ్యత్యాసాలు గురించి [illegible] <br> ★ [illegible] లయబద్ధంగా, రసవత్తరంగా <br> ★ [illegible] మరియు గుంపులలో పద్యాలు <br> ★ [illegible] భావార్థాలను చర్చించి, <br> ★ [illegible] <br> ★ [illegible] ఆశయం, ఆలోచనల <br> ★ [illegible] <br> ★ [illegible] చదవడ్డంతంత్రంగా <br> ★ [illegible] రాసి, <br> ★ [illegible] కవుల కవిత్వాలను చదివి, ఆలోచించి, హావ, భావ, రాగయుక్తంగా పాడటం. | **[illegible] లో గల పాఠానికి [illegible] గద్య-పద్య [illegible]** <br> ★ [illegible] విషయాలు <br> ★ [illegible] పక్షపత్రికలు, మాసపత్రికలు, [illegible] అర్థం చేసుకొని చదవటం. <br> ★ [illegible] జానపద గీతాలను <br> ★ [illegible] ప్రసిద్ధ స్థలాలను గురించి [illegible] చదవటం. <br> ★ [illegible] బుర్రకథలను, హరికథలను <br> ★ జీవిత చరిత్రల అవసరాలను అర్థం చేసుకొని చదవటం. <br> ★ జీవిత చరిత్రలను, ఆత్మకథలను అర్థం చేసుకొని <br> ★ నాటక సన్నివేశాలలో పౌరాణిక స్వారస్యాన్ని చదవటం. <br> ★ కథానాయకుల జీవన విధానాన్ని అర్థం చేసుకొని <br> ★ కీర్తనలను, పాటలను, పదాలను, రాగయుక్తంగా <br> ★ [illegible] రచనల విలువల గురించి కవి ఆలోచనను <br> ★ [illegible] పదాల కాలాన్ని వస్తువు <br> ★ [illegible] రచయిత చూపిన [illegible] తెలుసుకొని చదవటం. <br> ★ దృష్టాంతాలు, సన్నివేశాలను, సామెతలను, [illegible] లయతోను, తాళంతోను, రాగబద్ధంగా జాతీయాలను చదవటం. పాడటం. <br> ★ కవి భావాన్ని అర్థం చేసుకొని రాగయుక్తంగా చదవటం. <br> ★ [illegible] అర్థం కాలానుగుణ సన్నివేశాల గురించి చదవటం. <br> ★ [illegible] కవితలను చదవటం. |
| | | |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 4**<br>**చదివిన విషయాల గురించి ఆలోచించి తార్కికంగా తీర్మానించడం.**<br>★ అర్థం గ్రహించడం పెంచుకొని చదవడం.<br>★ ఆలోచనా శక్తిని పెంచుకుంటూ చదవడం.<br>★ పాఠ్య విషయ కార్య, కారణ సంబంధాలను తెలుసుకొని చదవడం.<br>★ ఆలోచనా శక్తిని పెంపొందించే వచనాలు చదవడం.<br>★ తర్కబద్ధంగా ఆలోచిస్తూ చదవడం.<br>★ వచనాలను అర్థవంతంగా చదవడం.<br>★ వచనాలు ప్రతిబింబించు జవాబును వెతుకుతూ చదవడం.<br>★ సన్నివేశాలు, సంఘటనల గురించి తీర్మానించుకోవడం గురించి చదవడం.<br>★ సామాజిక అభ్యాస వచనాలను సంగ్రహించి చదవడం. | **సామర్థ్యం : 4**<br>**లేఖన చిహ్నాలు మరియు ఛందస్సు గురించి తెలిసికొని చదవడం.**<br>★ అర్థం గ్రహించడంలో లేఖన చిహ్నాలు మహత్తరమైన పాత్ర వహించడం గురించి తెలుసుకొని, చదవడం.<br>★ ఒక లేఖన చిహ్నం వ్యత్యాసమైతే కలిగే అనర్థాలను గమనించి, స్పష్టంగా చదవడం.<br>★ లేఖన చిహ్నాలు ఉపయోగించడం ద్వారా ధ్వనిని హెచ్చుతగ్గులు చేసి చదవడం.<br>★ పద్యాలను సుమధురంగా, రాగయుక్తంగా పాడటం.<br>★ ఇవ్వబడిన పద్యంలో ఉపయోగించిన అలంకారక పద సముదాయాన్ని చదవడం.<br>★ కావ్యంలోని ఛందస్సు, దాని నేర్పు, సౌందర్యాన్ని, పదాల లాలిత్యాన్ని చదవడం.<br>★ ఆదిప్రాస, అంత్యప్రాస, అనుప్రాసలను గమనించి, చదవడం.<br>★ ద్విపద, కీర్తనలను భావపూర్వకంగా, లయబద్ధంగా పాడడం. | **సామర్థ్యం : 4**<br>**వ్రాత చిహ్నాల ఛందస్సు, అలంకారాల ఉపయోగాల గురించి తెలుసుకొని చదవటం. పద్యాల లక్షణాల గురించి తెలుసుకొని చదవటం.**<br>★ పాఠ్యపుస్తకంలో గద్యభాగంలో ఇవ్వబడిన కథ, నాటక, విహారయాత్ర, ఆత్మకథలయందు వ్రాత చిహ్నాల గొప్పదనాన్ని గమనించి చదవటం.<br>★ వ్రాత చిహ్నాల సరిగా ఉపయోగించక పోవటంవల్ల కలిగే అనర్థాలను మనసునందుంచుకొని చదవటం.<br>★ శబ్దాలంకారాలను, అర్థాలంకారాలను గుర్తించి చదవటం.<br>★ కవితలందు కవి ఉపయోగించిన శబ్ద, అర్థాలంకారాలను తెలుసుకొని చదవటం.<br>★ ఆదిప్రాస, అంత్యప్రాస, అనుప్రాసలు కావ్యానికి కలిగించిన మెరుగులను మెచ్చుకొంటూ చదవటం.<br>★ గణ విభజన మూలకంగా ఛందస్సును తెలుసుకొని కావ్య భాగాలను చదవటం.<br>★ చంపకమాల, ఉత్పలమాల మత్తేభ శార్దూలాది వృత్తాలను, ఆటవెలది, తేటగీతల లక్షణాలను తెలుసుకొని చదవటం. |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 5**<br>**సుమారు 6000 పదాలను స్వతంత్రంగా చదివి గ్రహించడం.**<br>★ పరిచిత పదాలు చదవడం.<br>★ అపరిచిత పదాల అర్థం తెలుసుకొని చదవడం.<br>★ పద సంపద పెంచుకోవడానికి చదవడం.<br>★ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవడం.<br>★ స్వతంత్రంగా చదివే కౌశలం పెంచుకోవడం.<br>★ భావగీతాలు, వాటి భావనలు తెలుసుకొని చదవడం.<br>★ భావగీతాలు చదివిన తరువాత వారి భావాలు వ్యక్తీకరించడం.<br>★ పేరాలు రాసి చదవడం.<br>★ పూరక సాహిత్యం చదవడం.<br>★ పదాలు ఉపయోగించి వాక్యాలు రాసి, చదవడం.<br>★ గ్రంథాలయంలోని గ్రంథాలను తీసుకొని చదవడం.<br>★ దిననిత్య విషయాల సమాచారం తెలుసుకోవడానికి చదవడం.<br>★ సమానార్థక పదాలు చదవడం.<br>★ వ్యావహారిక, గ్రాంథిక పదాలు చదవడం.<br>★ నామపదాలు చదవడం.<br>★ క్రియాపదాలు చదవడం.<br>★ శబ్దకోశం సహాయంతో విశేష పదాల అర్థం | **సామర్థ్యం : 5**<br>**సుమారు 7000 పదాలను స్వతంత్రంగా చదివి గ్రహించడం.**<br>★ చదవడం ద్వారా పరిచిత పదాలను పెంచుకోవడం.<br>★ వేగంగా చదివే అలవాటు అభ్యాసం చేసుకోవడం.<br>★ పదకోశం/నిఘంటువు ఉపయోగించి క్రొత్త, విశేష పదాల అర్థాలు తెలుసుకొని చదవడం.<br>★ విస్తృతిలోగల పదాలు చదివి అర్థం చేసుకోవడం.<br>★ పుస్తకాలపై మక్కువ పెంచుకోవడం.<br>★ పూరక సాహిత్యం చదవడం.<br>★ సాహిత్యాభిరుచి పెంచుకోవడానికి చదవడం.<br>★ విద్యార్థి జీవితానికి దగ్గరగా గల విషయాలను చదవడం.<br>★ గ్రంథాలయంలోని గ్రంథాలను తీసుకొని చదవడం.<br>★ ప్రస్తుత పరిస్థితులను తెలుసుకోవడానికి చదవడం.<br>★ అర్థాలు, సమానార్థాలు, వ్యతిరేక పదాలు, నానార్థాలు వీటి మధ్యగల తేడాలను గుర్తించడం.<br>★ సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు వీటికిగల సామీప్యత, భేదాలు తెలుసుకొని చదవడం.<br>★ లేఖలు, వ్యాసాల రచనా భేదాలను గుర్తించి | **సామర్థ్యం : 5**<br>**సుమారు 8000 పదాలను విద్యార్థి స్వతంత్రంగా చదివి గ్రహించటం. నిఘంటువులను చదవటం. తత్సమ, తద్భవాలు క్రియలను గుర్తించటం. వ్యాకరణాంశాలను తెలుసుకొని చదవటం.**<br>★ చదవటంలో ఆసక్తిని పెంపొందించుకొని తనకు తెలిసిన మరియు తెలియని పదాల సంఖ్యను పెంచుకోవటం.<br>★ వేగంగా చదవటం, తొందరగా అర్థం చేసుకోవటం నేర్చుకోవటం.<br>★ నిఘంటువులను ఉపయోగించి కొత్త పదాలకు అర్థాలను తెలుసుకొని చదవటం.<br>★ ప్రేమించే పఠనాసక్తి పెంచుకోవడం.<br>★ సాహిత్యాభిరుచి పెంచుకొని చదవటం.<br>★ గద్య-పద్యాల్లోని సరళ క్రియాత్మక విషయాలను గమనించి చదవటం.<br>★ ప్రాచీన కవిత్వానికి, ఆధునిక కవిత్వానికి గల వ్యత్యాసాన్ని గమనించి చదవటం.<br>★ తత్సమ తద్భవాలను, క్రియాత్మక పదాలను, అర్థాలు, నానార్థాలు, పర్యాయ పదాలు, రూపాంతరాలు మొదలైనవి గుర్తించి చదవటం.<br>★ సంధులు, సమాసాలు, అలంకారాలను గుర్తించటం. |

| | | |
|---|---|---|
| గ్రహించి చదవడం.<br>★ పరిచిత పదాలు పట్టిక చేసి చదవడం.<br>★ దిన, వార పత్రికలు పఠనం అలవాటు చేసుకోవడం.<br>★ దిన, వార పత్రికలలోని బాల సాహిత్యం, పదకేళి చదవడం.<br>★ వ్యాకరణ పదాలు చదవడం. | చదవడం.<br>★ కథలు, కవితలు, నాటకాలు, జీవిత చరిత్రలు, ఆత్మకథలు, విహారయాత్రల కథలు చదవడం.<br>★ పదాలు, వాక్యాలను చదివి విశేషార్థాలు, అంతరార్థాలు, వ్యంగ్యార్థాలు, గూడార్థాలు తెలుసుకోవడం.<br>★ పరిచిత పదాలు చదివి పట్టీ చేయడం.<br>★ దిన, వార, పక్ష, మాస పత్రికలలోని బాల సాహిత్యం, బాలల కథలు, పదకేళి చదవడం.<br>★ వ్యాకరణాంశాలు చదివి, అభ్యాసం చేసుకోవడం. | |

క్షేత్రం : లేఖనం విస్తృత అభ్యసన ప్రమాణాలు – క్షేత్రాలు విషయం : ప్రథమ భాష తెలుగు

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 1**<br>**పదజాలం, సామెతలు, జాతీయాల పదాలను స్వంత వాక్యాలలో ఉపయోగించడం, సామెతలను విస్తరించి రాయడం.** | **సామర్థ్యం : 1**<br>**సమానార్థక పదాలు, నానార్థ పదాలు, పదజాలంలను సొంత వాక్యాలలో ఉపయోగించి రాయడం.** | **సామర్థ్యం : 1**<br>**పదాలను గురించి వాక్యాలను గురించి పేరాలను గురించి అవగాహన చేసుకొని వాటిని అందంగా రాయటం. పదబంధం, పదకేళిలాంటి ఆటలు తెలుసుకోవడం.** |
| ★ ఇవ్వబడిన పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలను దోషరహితంగా రాయడం.<br>★ ఇవ్వబడిన పదాలతోపాటు ఒక విశేషణాన్ని ఉపయోగించి అర్థవంతమైన వాక్యాన్ని రాయడం.<br>★ ఇవ్వబడిన చిత్రాధారంగా రెండు/మూడు వాక్యాలను రాయడం.<br>★ ఇవ్వబడిన పరిచిత సన్నివేశాలలోని రెండు పాత్రలకు పొందుకొనునట్లు ఒక్కొక్క అర్థవంతమైన వాక్యం రాయడం.<br>★ సూచించిన పాఠంలోని సామెతలు గుర్తించి స్పష్టంగా రాయడం.<br>★ సామెతల అర్థం వివరించి స్వంత వాక్యాలలో | ★ ఇవ్వబడిన పదాలను ఉపయోగించి అర్థవంతంగా స్పష్టంగా రాయడం.<br>★ ఇవ్వబడిన చిత్రాలాధారంగా నాలుగైదు అర్థవంతమైన వాక్యాలను రాయడం.<br>★ చిన్న పరిచిత సన్నివేశాలలోని పాత్రలకు సరిపోవునట్లు ఒకటి/రెండు అర్థవంతమైన వాక్యాలు రాయడం.<br>★ ఇవ్వబడిన పదానికి పర్యాయ/సమానార్థక పదాలను గుర్తించి స్పష్టంగా రాయడం.<br>★ ఇచ్చిన పదాలకు ఒక విశేషణాన్ని ఉపయోగించి అర్థవంతమైన వాక్యం రాస్తారు.<br>★ ఒక పదానికి గల ప్రతి సమానార్థక పదానికి ఒక్కొక్క అర్థవంతమైన వాక్యం రాయగలరు.<br>★ సమానార్థకాలువున్న ప్రతి పదానికి భూత, | ★ పదమంటే ఏమిటి, వాక్యం ఎలా? ఏర్పడుతుంది అన్న విషయాన్ని తెలుసుకోవటం.<br>★ పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించి రాయటం.<br>★ కొన్ని పదాలకు అర్థాలు, నానార్థాలు తెలుసుకొని అందంగా రాయటం.<br>★ జంట పదాలను, పర్యాయ పదాలను గుర్తించి రాయటం.<br>★ పదబంధం, పదకేళి వంటి చమత్కార ఆటలను భాషలో సొంతంగా రాయగలగడం.<br>★ చూచిరాత, ఉక్తలేఖనం అలవాటు చేసుకొని అందమైన గుండ్రని అక్షరాలు తప్పులు లేకుండా రాయటం. |

| | | |
|---|---|---|
| స్పష్టంగా రాయడం.<br>★ సూచించిన పాఠంలోని జాతీయాలను గుర్తించి గుండ్రంగా రాయడం.<br>★ ఇవ్వబడిన జాతీయాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాన్ని స్పష్టంగా, పొందికగా రాయడం.<br>★ ఇవ్వబడిన జాతీయాలతో పాటు ఏకవచన, బహువచన పదాలను ఉపయోగించి వాక్యాన్ని పొందికగా రాయడం.<br>★ ఇవ్వబడిన జాతీయాలతోపాటు ఒక్కొక్క లింగ, వచన, విభక్తులను ఉపయోగించి అర్థవంతమైన వాక్యం పొందికగా, స్పష్టంగా రాయడం.<br>★ జాతీయాలు ఉపయోగించి కనీసం రెండు లేఖన చిహ్నాలు ఉండునట్లు అర్థవంతమైన వాక్యాలు రాయడం. | వర్తమాన, భవిష్యత్ కాల సూచనలతో ఒక్కొక్క అర్థవంతమైన వాక్యాన్ని రాయగలరు.<br>★ ప్రతి సమానార్థక పదానికి ఏకవచన, బహువచన సూచనలతో తలా ఒక్కొక్క అర్థవంతమైన వాక్యాన్ని రాయగలరు.<br>★ ప్రతి సమానార్థక పదానికి మూడు లింగ సూచకాలతో ఒక్కొక్క అర్థవంతమైన వాక్యాన్ని రాయగలరు.<br>★ ప్రతి సమానార్థక పదంతో పాటు ఒక విశేషణాన్ని చేర్చి, అర్థవంతమైన వాక్యాన్ని రాయగలరు.<br>★ ఇవ్వబడిన ప్రతి పదానికి నానార్థాలను రాయడం.<br>★ ఒక పదానికి గల నానార్థాలకు తలా ఒక్కొక్క అర్థవంతమైన వాక్యం స్పష్టంగా రాయగలరు.<br>★ ఇచ్చిన నానార్థ పదానికి మూడు కాలాలతో, కాల సూచకాలలో ఒక్కొక్క అర్థవంతమైన పదాలను స్పష్టంగా రాయగలరు.<br>★ ప్రతి నానార్థ పదానికి ఏకవచన/బహువచన పదాలలో ఒక్కొక్క అర్థవంతమైన వాక్యాన్ని రాయగలరు.<br>★ ప్రతి నానార్థ పదానికి లింగ సూచకాలతో ఒక్కొక్క అర్థవంతమైన వాక్యం రాయగలరు.<br>★ ఇచ్చిన నానార్థ పదాలకు విశేషణం చేర్చి, అర్థవంతమైన వాక్యం రాయగలరు.<br>★ కనీసం రెండు విరామ చిహ్నాలతో అర్థవంతమైన వాక్యాన్ని రాయగలరు. | |

| | | |
|---|---|---|
| | ★ నిఘంటున సాయంతో పాఠాల్లోని ఏదేని ఒక పదానికి నానార్థం/పర్యాయ పదాలను గుర్తించి రాయగలరు. | |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| **సామర్థ్యం : 2**<br>**పాఠంలో వచ్చు విషయాలను కథలు, సంభాషణలు, సారాంశాల రూపంలో రాయడం.**<br>★ చదివిన పాఠ్యభాగం ఏ విషయాన్ని చెబుతోందో గుర్తించి చెప్పడం మరియు రాయడం.<br>★ విషయంలోని సంఘటనలు, అందులోని ముఖ్య సమాచారాలను సంక్షిప్తంగా వరుసగా చెప్పడం, పట్టిక చేసి రాయడం.<br>★ పట్టిక చేసిన విషయాలను సంబంధించిన సరియైన పదాల సహాయంతో జోడించి, లేఖన చిహ్నాలతో పొందికగా, స్పష్టంగా రాసి, శీర్షికనివ్వడం.<br>★ విన్న/చదివిన కథలలోని పాత్రలను పట్టిక చేయడం.<br>★ కథలలోని సన్నివేశాలు/సంఘటనలను పేరాలుగా వరుస క్రమంలో చెప్పడం తరువాత రాయడం.<br>★ ప్రతి సంఘటనలోని పాత్రలు, వాటి సంభాషణలను పేరాలుగా వరుసగా చెప్పడం తరువాత రాయడం.<br>★ మొత్తానికి కథలను సంఘటనల వరుసక్రమ | **సామర్థ్యం : 2**<br>**కథలను నాటకాలుగా, నాటకాలను కథలుగా మార్చెడి, మరియు కవితల సారాంశాన్ని రాసే సృజనాత్మకతను పెంపొందించుకోవడం.**<br>★ విన్న/చదివిన/ఇవ్వబడిన కథల ఆధారంగా అందులో వచ్చు పాత్రలను పట్టిక చేయగలరు.<br>★ కథలలో వచ్చు సన్నివేశాలను పట్టిక చేయగలరు.<br>★ కథలోని ప్రతి సన్నివేశాన్ని ఒక్కొక్క దృశ్యంగా పరిగణించి, క్రమసంఖ్యలు ఇవ్వడం మరియు దృశ్యాలవారిగా వచ్చు పాత్రలను పట్టిక చేయగలరు.<br>★ ప్రతి దృశ్యం ప్రారంభంలో చదివేవారికి అర్థమయ్యేటట్లు పరిచయాత్మకంగా సన్నివేశాలు/సందర్భాలను సరళ వాక్యాలలో ఆవరణలోపల రాయగలరు.<br>★ ప్రతి దృశ్యంలోని పాత్రలను వరుసగా జోడిస్తూ, ఆ పాత్రలలోని మాటలు ఒకదానికొకటి పూరకంగా వచ్చునట్లు అర్థవంతమైన | **సామర్థ్యం : 2**<br>**కథలను నాటకాలగాను, నాటకాలను కథలుగాను మార్చి రాయగల సామర్థ్యాన్ని పెంచుకోవటం. రచనలకు సారాంశాన్ని రాయటం.**<br>★ కథల గురించి నాటకాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవటం.<br>★ కర్త, కర్మ, క్రియానుసారంగా వాక్య నిర్మాణం చేయటం.<br>★ తాను నేర్చుకొన్న పదజాలంతో, చూసిన విషయాలను చిన్న చిన్న కథలుగా రాయటం.<br>★ ఆదిప్రాస, అంత్యప్రాసలతో కూడిన బాలల గేయాలను రాయటం.<br>★ తనకు దగ్గరగా ఇతర భాషలలోని కథలను విని తన భాషలోనికి అనువాదం చేయటం.<br>★ రేడియోలో ప్రసారమయ్యే నాటకాలను గేయాలను విని తాను కూడ అలాంటి కథలను, గేయాలను రాసి పంపటం. |

| | | |
|---|---|---|
| సరళి మరియు ధ్వని హెచ్చుతగ్గులతో స్వంత మాటలలో చెప్పడం.<br>★ కథలలోని ప్రతి సంఘటన/సన్నివేశాల ముఖ్య విషయాలను సంక్షిప్తంగా, అర్థవంతమైన వాక్య సమూహాలను ఉపయోగించి, పేరాలుగా వరుసగా రాయడంతోపాటు, సరియైన లేఖన చిహ్నాలు ఉపయోగించడం.<br>★ కథలోని విషయం, అర్థం, ఆశయాలకు ఆటంకం కలుగని రీతిలో చదివేవారికి అర్థమయ్యేటట్లు సంక్షిప్తరాతను గుండ్రంగా రాయడం.<br>★ చేతిరాత చదివేవారికి సులభంగా అర్థమయ్యేటట్లు పదాలు, వరుసల మధ్య సరియైన అంతరం వదిలి తప్పులు లేకుండా శుద్ధంగా రాయడం.<br>. | వాక్యాలలో స్పష్టంగా రాయగలరు.<br>★ సందర్భానికి అనుగుణంగా దృశ్యాలలో వచ్చే 'స్వగతంగా' మరియు 'క్రియలను', ప్రతిక్రియించే మాటలను ఆవరణలో అర్థవంతంగా రాయగలరు.<br>★ నాటకాలలోని సంభాషణలు నేరుగా, స్పష్టంగా మరియు అర్థవంతమైన భావపూర్వక, ప్రశ్నార్థక మరియు ఉల్లేఖ లేఖన చిహ్నాలు ఉపయోగించి రాయగలరు.<br>★ కథలను నాటక రూపానికి పరివర్తనం చేసి, ఆకర్షక శీర్షికను స్వయంగా ఇవ్వడం, విషయాన్ని సంక్షేపించి తన మాటలలో సంక్షిప్తంగా రాయగలరు.<br>★ నాటకాలను కథలుగా పరిమార్చగలరు.<br>– వినిన, చదివిన, చూసిన నాటకం ఆధారంగా వాటిలో వచ్చే పాత్రలను పట్టీ చేయగలరు.<br>– నాటకంలో వచ్చే దృశ్యాలను పట్టీ చేయగలరు.<br>– ప్రతి దృశ్యంలోని సన్నివేశాన్ని ప్రతి పేరా ప్రారంభంలో రాస్తారు.<br>– ప్రతి దృశ్యంలోని పాత్రల సంభాషణను స్వంత మాటలలో, కథాశైలిలో అర్థపూర్ణంగా పొందించి తగిన విరామ చిహ్నాలతో పేరా రాస్తారు.<br>– నాటకాన్ని కథా రూపానికి మార్చి ఆకర్షణీయమైన శీర్షికను స్వంతంగా రాస్తారు.<br>★ చదివిన/వినిన పద్యం రాసిన కవి, కావ్య | |

| | | |
|---|---|---|
| | పరిచయాన్ని క్లుప్తంగా రాయగలరు.<br>– చదివిన/వినిన పద్య పాదాల అర్థాన్ని క్రమంగా రాయగలరు.<br>– పద్య పాదాల అర్థాన్ని సొంతమాటలలో క్రోఢీకరించి క్రమంగా రాస్తారు.<br>– చదివిన/వినిన పద్యంయొక్క కవి, కృతులయొక్క పరిచయాన్ని మొదటి ప్యారాలో క్లుప్తంగా రాసిన తరువాత పద్య పాదాల అర్థాన్ని క్రమంగా సొంత మాటలలో క్రోఢీకరించి, విరామ చిహ్నాలతో రాస్తారు. | |

| ఆరవ తరగతి | ఏడవ తరగతి | ఎనిమిదవ తరగతి |
|---|---|---|
| | | |

| | | |
|---|---|---|
